Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
9-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 364

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు
# రేవంత్‌రెడ్డి శ్రీకారం

### సంగెం మూసీనది ఒడ్డున శివలింగానికి ప్రత్యేక పూజలు



సిఎం వెంట నడిచిన పలువురు మంత్రులు

ఇక యాదాద్రి కాదు..యాదగిరి గుట్టనే

టిటిడి తరహాలో యాదగిరిగుట్ట బోర్డు

అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ

స్వామిని దర్శించుకున్న సిఎం రేవంత్ రెడ్డి

**యాదగిరిగుట్ట, (క్రైమ్ మిర్రర్):** ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారం లోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా

- మిగతా 2వ పేజీలో



## మోకాలికి దెబ్బ తగిలితే..

బోడి గుండకు కుట్లు వేసినట్లు గుంపు మేస్త్రీ పాలన

నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగం..ఆగం

గోల్నాక గొల్లుమంది.. దిలుసుఖ్‌నగర్ ఢీలా పడ్డది

ఎక్స్ వేదికగా రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ యాత్రపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు గుంపు మేస్త్రీ పాలన తీరు ఉందని విమర్శించారు. హైదరాబాద్‌లో మూసీ బాధితులు ఉంటే.. నల్లగొండలో మూసీ పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కూల్చిన ఇండ్లెక్కడ, కాలిన కడుపులెక్కడ, నువ్ తిరుగుతున్న ప్రాంతం ఎక్కడ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగమైందని, గోల్నాక గొల్లుమంటుందని, దిలుషుక్ నగర్ ఢీలా పడిందన్నారు.

- మిగతా 2వ పేజీలో

## సమోసాలు పోయాయని
# సీఐడీ విచారణ

ముఖ్యమంత్రి కార్యక్రమంలో సమోసాలు మిస్సింగ్

హిమాచల్‌లో సరికొత్త వివాదం

కాంగ్రెస్ సర్కారు తీరు పట్ల విమర్శలు



2లో



## బాధపెట్టి ఉంటే మన్నించండి

వీడ్కోలు సమావేశంలో సీజేఐ భావోద్వేగం

10న పదవీ విరమణ

బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా



## ఏక్ హై తో సేఫ్ హై

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ పిలుపు

కాంగ్రెస్ విభజన రాజకీయాలు చేస్తోందని మండిపాటు

ఆర్టికల్ 370ని మళ్లీ తెచ్చే శక్తి ఎవరికీ లేదని వెల్లడి

ధూలే/నాసిక్: మనమంతా ఒక్కటిగా కలిసికట్టుగా ఉంటేనే ఎప్పటికీ సురక్షితంగా

## స్థానిక పోరుపై కాంగ్రెస్ ఫోకస్

రేపటి నుంచి 14వ తేదీ వరకు సమీక్షలు... పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలతో చర్చలు

కులగణన జరుగుతున్న తీరుపైనా సమీక్ష



హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యాచరణను ప్రారంభించింది. ఇందుకోసం అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ సమావేశాలు నిర్వహించనున్నారు.

మిగతా 2లో



## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అత్యంత హేయం

## సోషల్ సైకోలపై
# సీఎం నిర్దేశం

### డీజీపీ, నిఘా చీఫ్‌లతో సమావేశం

ఉపేక్షిస్తే రాష్ట్రానికే తీవ్ర ముప్పని స్పష్టీకరణ

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఊరుకోవద్దని విస్పష్ట ఆదేశాలు

ఇప్పటికే మూలాలు గుర్తించాం.. చర్యలు మొదలయ్యాయి

త్వరలోనే కూకటి వేళ్లతో పెకలిస్తాం

నిరసనల పేరుతో రచ్చ చేసేలా ప్రణాళిక

సీఎంకు వెల్లడించిన డీజీపీ, నిఘా బాస్!



మిగతా 2లో

## బీజేపీ తీరుతో దేశం సర్వనాశనం

రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు






# మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు రేవంత్‌రెడ్డి శ్రీకారం



(మొదటి పేజీ తరువాయి)

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతించారు. పూర్ణకుంభ స్వాగతంతో అర్చకులు స్వాగతించారు. అనంతరం స్వామి పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. తరవాత ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు. మొత్తంగా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అన్నారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ఈవో భాస్కరరావు మంత్రులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు ముందస్తుగా మంత్రులు అక్కడికి చేరుకున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను వారు పరిశీలించారు.

:మూసీ పునరుజ్జీవన పాదయాత్రను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సంగెంలోని మూసీనది ఒడ్డున ఉన్న శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను మొదలుపెట్టారు. యాదాద్రి జిల్లా వలిగొండ మండలం సంగెం నుంచి భీమలింగం వరకు సుమారు 2.5 కి.మీ మేర పాదయాత్ర కొనసాగనుంది. మూసీ పునరుజ్జీవ యాత్రలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు సీఎం వెంట ఉన్నారు. వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ పాదయాత్ర చేపట్టారు. సంగెం నుంచి భీమలింగం వరకు 2.5 కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు. స్థానిక రైతుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. భీమలింగం నుంచి తిరిగి ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి ఈ పాదయాత్ర సాగనుంది. వలిగొండ మండలం సంగెం భీమలింగం కత్వాలో భీమలింగానికి అభిషేకం చేసి సీఎం ప్రత్యేక పూజలు చేశారు. బోట్‌లోకి దిగి మూసీ కాలుష్య జలాలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు.

మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు సీఎం వెళ్లనున్నారు. తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు. యాదాద్రి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన మొదలైంది.

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అత్యంత హేయం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్/సిద్దిపేటజోన్: రేవంత్‌రెడ్డి తన పుట్టినరోజున కూడా తండ్రి వయసున్న కేసీఆర్ మీద, తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తి మీద చేసిన నీచమైన వ్యాఖ్యలు అత్యంత హేయమని మాజీమంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి పిచ్చి ప్రగల్భాలు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని, నిరంకుశత్వం మాని నిర్మా ణాత్మక నిర్ణయాలపై శ్రద్ధ వహించాలని హితవు పలికారు. శుక్రవారం విడుదల చేసిన వేర్వేరు ప్రకటనల్లో హరీశ్‌రావు సీఎంపై ధ్వజమెత్తారు.కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోని నువ్వు, సీఎం స్థాయి దిగజారి మాట్లాడుతున్నావని, నీలాగా వికృతంగా మాట్లాడే ముఖ్యమంత్రిని ఈ దేశం ఎప్పుడూ చూసి ఉండదని పేర్కొన్నారు. ఇది ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి సరిగ్గా సరిపోతుందన్నారు. తప్పు మీద తప్పు చేసి వదరబోతులా ప్రవర్తిస్తున్న రేవంత్‌రెడ్డి తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని చెప్పారు. మూసీ నీళ్ల మురికితో కడిగినా నీ నోరు మురికిపోదని, నీ వంకర బుద్ధి ఇగ మారదన్నారు. బ్యాగులు మోసి, బ్యాగులు పంచి అడ్డ తోవన అధికారంలోకి వచ్చిన నీచ చరిత్ర నీదని ఆరోపించారు. నీ దోపిడిని, నీ దొంగబుద్ధిని నిరూపించి ప్రజాక్షేత్రంలోనే నీకు బుద్ధి చెబుతామని హరీశ్‌రావు హెచ్చరించారు.ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో వరుసగా విషాహార ఘటనలు చోటుచేసుకుంటున్నా ప్రభుత్వ తీరులో మార్పు లేదని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అలసత్వంతో గురుకుల విద్యార్థుల కష్టాలు తీరడం లేదన్నారు. విషాహారం తిని మంచిర్యాల గిరిజన గురుకులంలో 12 మంది విద్యార్థులు ఆస్పత్రి పాలైన ఘటన జరిగి 24 గంటలు కూడా కాకమునుపే మరోసారి వాంతులు, కడుపునొప్పితో విద్యార్థులు ఆస్పత్రిలో చేరారన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గాడితప్పిన పాలనకు వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు నిదర్శనంగా నిలుస్తున్నాయని చ్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నా.. చేతలు మాత్రం గడప దాటడం లేదని, ప్రజలంతా గమనిస్తున్నారని మాజీమంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో 237మందికి రూ. 55.57 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గుండెల్లో ఈ భూమి ఉన్నంత కాలం కేసీఆర్ పదిలంగా ఉంటారని అన్నారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా.. తెలంగాణ రాకపోతే రేవంత్ రెడ్డి సీఎం అయ్యేనా అని ప్రశ్నించారు.

## బీజేపీ తీరుతో దేశం సర్వనాశనం

**సిమ్లా, (క్రైమ్ మిర్రర్):** కేంద్రంలోని బీజేపీ సర్కారు తీరుపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ తీరువల్ల దేశం సర్వనాశనం అయ్యిందన్నారు. మణిపూర్ గురించి చెప్పాలంటే మణిపూర్‌ను వాళ్లు (బీజేపీ) పూర్తిగా తగులబెట్టారని విమర్శించారు. ఇప్పటికీ మణిపూర్ పాలకులు బీజేపీని తగులబెడుతూనే ఉన్నారని మండిపడ్డారు. మణిపూర్‌లో రోజుల తరబడి హింస చెలరేగినా కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నదని రాహుల్ గాంధీ మండిపడ్డారు. కనీసం దేశ ప్రధాన మంత్రి కూడా మణిపూర్‌ను సందర్శించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని రాష్ట్రాలు తిరుగుతున్న ప్రధాని మణిపూర్‌కు వెళ్లడం లేదంటే.. మణిపూర్ అంత దుస్థితిలో మరో రాష్ట్రం లేదని బీజేపీ ఒప్పుకున్నట్లేనని రాహుల్ అన్నారు.బీజేపీ వ్యవహారశైలివల్లే మణిపూర్ కొన్ని నెలలపాటు నిప్పుల కొలిమిలా రగిలిపోయిందని అన్నారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ సిమ్‌దెగాలో ఏర్పాటు చేసిన సభలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. జార?ండ్‌లో ఈ నెల 13, 20 తేదీల్లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 23న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

## సోషల్ సైకోలపై సీఎం నిర్దేశం

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి: "విషపు నాగుల కోరలు పీకేయండి. ప్రజలకు వాస్తవాలు తెలియాలి.. ఆ బాధ్యత మేం తీసుకుంటాం. ఎక్కడా వెనుకడుగు వేయద్దు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తే ఏ స్థాయి వ్యక్తులైనా వదిలి పెట్టొద్దని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షం సాగిస్తున్న దుష్ప్రచారం, దానిని అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలపై శుక్రవారం డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్డాలతో ముఖ్యమంత్రి సమీక్షించారు. అరెస్టులు, కౌన్సెలింగ్, నోటీసుల దెబ్బకు 'సోషల్ సైకో'లు బెంబేలెత్తుతున్నారని పోలీసు ఉన్నతాధికారులు చెప్పినట్లు తెలిసింది. అదే సమయంలో... 'సైకో ఫ్యాక్టరీ' గుట్టు రట్టు అవుతుండడంతో... రాష్ట్రవ్యాప్తంగా ఏదోఒక రూపంలో అలజడి సృష్టించాలని వైసీపీ ప్రణాళిక రచిస్తున్నట్లు గుర్తించామని చెప్పిన ట్లు తెలిసింది. అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం... సోషల్ మీడియా ప్రతినిధుల అరెస్టులపై యాగీ సృష్టించేందుకు వైసీపీ సిద్ధమవుతోందని గుర్తించామని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ కేసుల్లో అరెస్టయిన, నోటీసులు అందుకున్న కుటుంబాల్లోని మహిళలు, అందులోనూ దళిత మహిళలను రోడ్డెక్కించే పథక రచన చేస్తున్నారని... వారిని రెచ్చగొట్టడం, నిరసనల పేరుతో వంటిపై కిరోసిన్ పోసుకునేలా చేయడం వంటి చర్యలకు పురిగొల్పడం, అభిమానులను ఆత్మహత్యలకు ప్రేరేపించడం వంటి కుట్రలు అమలు చేసే అవకాశముందని వివరించారు. సోషల్ మీడియాలో విషం చిమ్ముతున్న వారి పని పడుతున్నామని, ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తున్నామని, అవసరమైన వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నామని పోలీసు ఉన్నతాధికారులు సీఎంకు తెలిపారు. "ఇది ఆర్గనైజ్డ్ క్రైమ్‌గా రూపాంతరం చెందింది. మూలాలు గుర్తించాం. శాఖోపశాఖలుగా విస్తరించిన విషవృక్షాన్ని వీలైనంత త్వరలో కూకటివేళ్లతో పెకలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేస్తున్నాం" అని వివరించారు.

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అత్యంత హేయం

హైదరాబాద్/సిద్దిపేటజోన్: రేవంత్‌రెడ్డి తన పుట్టినరోజున కూడా తండ్రి వయసున్న కేసీఆర్ మీద, తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తి మీద చేసిన నీచమైన వ్యాఖ్యలు అత్యంత హేయమని మాజీమంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి పిచ్చి ప్రగల్భాలు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని, నిరంకుశత్వం మాని నిర్మా ణాత్మక నిర్ణయాలపై శ్రద్ధ వహించాలని హితవు పలికారు. శుక్రవారం విడుదల చేసిన వేర్వేరు ప్రకటనల్లో హరీశ్‌రావు సీఎంపై ధ్వజమెత్తారు. కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోని నువ్వు, సీఎం స్థాయి దిగజారి మాట్లాడుతున్నావని, నీలాగా వికృతంగా మాట్లాడే ముఖ్యమంత్రిని ఈ దేశం ఎప్పుడూ చూసి ఉండదని పేర్కొన్నారు. ఇది ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి సరిగ్గా సరిపోతుందన్నారు. తప్పు మీద తప్పు చేసి వదరబోతులా ప్రవర్తిస్తున్న రేవంత్‌రెడ్డి తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని చెప్పారు. మూసీ నీళ్ల మురికితో కడిగినా నీ నోరు మురికిపోదని, నీ వంకర బుద్ధి ఇగ మారదన్నారు.

## స్థానిక పోరుపై కాంగ్రెస్ ఫోకస్

ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శి పి. విశ్వనాథన్ ఈ సమావేశాలకు స్వయంగా హాజరవుతారని టీపీసీసీ వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 10న ఆదిలాబాద్, బోథ్, 11న ఆసిఫాబాద్, సిర్పూర్, 12న చెన్నూరు, బెల్లంపల్లి, 13న మంచిర్యాల, ఖానాపూర్, 14న నిర్మల్, ముథోల్‌లో సమావేశాలు జరగనున్నాయి. జిల్లా ఇన్‌చార్జి మంత్రితో పాటు జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఏఐసీసీ, పీసీసీ, డీసీసీ సభ్యులు, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు, పీసీసీ ప్రతినిధులు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఈ సమావేశాలకు విధిగా హా జరు కావాలని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు టి. కుమార్‌రావు ఉత్తర్వులు జారీచేశారు. ఈ సమావేశాల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనే వ్యూహాలను రూపొందించటంతో పాటు ఆయా నియోజకవర్గాల్లో కులగణన జరుగుతున్న తీరును కూడా సమీక్షిస్తారని టీపీసీసీ వర్గాలు వెల్లడించాయి. ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన కార్యక్రమం తెలంగాణలో ప్రారంభమైనందున దీని ఆధారంగానే ముందుకు వెళ్లాల్సి ఉంటుందని, ఈ నేపథ్యంలో కులగణన విషయంలో పార్టీ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనే కోణంలో ఈ సమావేశాల్లో కులగణన అంశాన్ని కూడా చేర్చినట్టు తెలుస్తోంది.

## ఏక్ హై తో సేఫ్ హై

(మొదటి పేజీ తరువాయి)

ఉంటామని(ఏక్ హై తో సేఫ్ హై) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఆయన శుక్రవారం మహారాష్ట్రలోని ధూలే, నాసిక్‌లో ఎన్నికల ప్రచార సభల్లో ప్రసంగించారు. విపక్ష మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)పై విమర్శలు గుప్పించారు. చక్రాలు, బ్రేకులు లేని ఎంవీఏ వాహనంలో డ్రైవర్ సీటును ఆక్రమించుకోవడానికి కూటమి నేతలు పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆ కూటమికి ఒక దశ దిశ లేదన్నారు. అభివృద్ధి అజెండాతో ముందుకొచ్చిన మహాయుతి కూటమిని మరోసారి గెలిపించాలని మహారాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రచార సభల్లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ బంటేంగే తో కటేంగే(విడిపోతే నష్టపోతాం) అని నినదించగా, మోదీ బదులిస్తూ 'ఏక్ హై తో సేఫ్ హై' అని పిలుపునిచ్చారు. వినాయక్ దామోదర్ సావర్కర్, శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరే దేశానికి ఎన్నో సేవలు చేశారని ప్రధానమంత్రి కొనియాడారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని మహారాష్ట్రకు రప్పించి, సావర్కార్, థాకరే గురించి 15 నిమిషాలు ప్రశంసిస్తూ మాట్లాడించగల సత్తా మీకుందా? అని ఎంవీఏ కూట మి నేతలకు సవాలు విసిరా రు. విభజన రాజకీయాలకు మారు పేరు కాంగ్రెస్ అని మండిపడ్డారు. స్వార్థం కోసం కులాల మ్య ద్య చిచ్చు పెట్టడం ఆ పార్టీకి అలవాటేనని ధ్వజమెత్తారు.

## బాధపెట్టి ఉంటే మన్నించండి

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేయనున్న జస్టిస్ డీవై చంద్రచూడ్ భావోద్వేగానికి గురయ్యారు. ఆదివారం పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో శుక్రవారం సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఆయనకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందిని ఉద్దేశించి జస్టిస్ డీవై చంద్రచూడ్ మాట్లాడారు. 'ఎవరినైనా బాధపెట్టి ఉంటే నన్ను మన్నించమని కోరుతున్నా' అని ఆయన పేర్కొన్నారు. 'ఈ వ్యవస్థలో అత్యధికంగా ట్రోలింగ్ ఎదుర్కొన్న వ్యక్తిని, న్యాయమూర్తిని నేను' అని ఆయన అన్నారు. 'అవసరంలో ఉన్న వారికి సేవ చేయలిగే స్థితిలో ఉండటం కంటే గొప్ప అనుభూతి ఉండదు. జస్టిస్ సంజీవ్ ఖన్నా లాంటి దృఢమైన, గౌరవప్రదమైన, అంకితభావం కలిగిన వ్యక్తి సీజేఐగా బాధ్యతలు తీసుకుంటున్నందున నేను కోర్టును వీడుతున్నా ఎలాంటి తేడా ఉండబోదు' అంటూ ఆయన వ్యాఖ్యానించారు.ఆయన రికార్డును ఎవరూ చెరిపేయలేరు: జస్టిస్ సంజీవ్ ఖన్నా సుప్రీంకోర్టును మరింత మెరుగుపర్చాలనే లక్ష్యంతో జస్టిస్ డీవై



చంద్రచూడ్ పని చేశారని జస్టిస్ సంజీవ్ ఖన్నా పేర్కొన్నారు. ఆయన 38 రాజ్యాంగ ధర్మాసన తీర్పులు ఇచ్చారని ఈ రికార్డును ఎవరూ అధిగమించలేరని పేర్కొన్నారు.జస్టిస్ చంద్రచూడ్ 2022 నవంబర్ 8న సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. ఆర్టికల్ 370 రద్దును సమర్థించడం, ఎన్నికల బాండ్లను రద్దు చేయడం, జైల్ మాన్యువల్లలో కులవివక్షను రద్దు చేయడం, స్వలింగ వివాహాలకు చట్టబద్ధతను నిరాకరించడం వంటి కీలక తీర్పులు ఆయన నేతృత్వంలోని ధర్మాసనాలు ఇచ్చారు. కళ్లకు గంతలు తొలగించి, చేతిలో ఖడ్గం బదులు రాజ్యాంగంతో న్యాయదేవతకు కొత్త రూపాన్ని ఇవ్వడంలో కీలకంగా వ్యవహరించారు.

## మోకాలికి దెబ్బ తగిలితే..

(మొదటి పేజీ తరువాయి)

నీ కుట్రలకు అంబర్ పేట్, అత్తాపూర్ అతలాకుతలం అవుతుంటే.. నీ పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నది ఎక్కడని ప్రశ్నించారు. అయ్యా సంబరాల రాం బాబు.. నీ అన్యాయానికి ఆవేధనలు, ఆవేశాలు, ఆక్రందనలు వినిపిస్తున్నవి, కనిపిస్తున్నవి అక్కడ కాదు.. రా ఇటు వైపు రా ఇక్కడ చెయ్యి నీ పాదాల మీద యాత్ర అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. తేలు మంత్రం రానోడు పాము కాటుకు మంత్రం ఏసినట్లు.. పాలన తెల్వని నీకు పగ్గాలు అప్పగిస్తే ప్రజల బతుకుల్ల మన్ను పోసినవ్ అంటూ మండిపడ్డారు.

"మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు ఉంది గుంపు మేస్త్రీ పాలన తీరు హైదరాబాద్ లో మూసి బాధితులు ఉంటే-నల్గొండలో మూసి పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు.

### సీఎం రేవంత్‌కు కేటీఆర్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు

సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని, మీ ప్రభుత్వ ఏజెన్సీలు ఎప్పుడైనా రావచ్చంటూ ట్వీట్ చేశారు. విచారణకు వచ్చిన సిబ్బందికి చాయ్, ఉస్మానియా బిస్కెట్లు ఇస్తానని తెలిపారు. వారు కోరితే మీ బర్త్‌డే కేక్ కూడా కట్‌చేయిస్తానని చెప్పారు. కాగా, అరెస్టు భయంతో కేటీఆర్ మలేషియా వెళ్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ న్యూస్‌పేపర్ రాసుకొచ్చిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్ చేసిన ట్వీట్‌ను ఆయన కేటీఆర్ ట్యాగ్ చేశారు. కేటీఆర్ ప్రతిష్ఠను మసకబార్చేందుకు ఇదంతా చేస్తున్నారని మాకు తెలుసని, జర్నలిజాన్ని జోక్‌గా మార్చవద్దంటూ క్రిషాంక్ అందులో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో చాయ్ తాగుతూ ఈ వార్తను చదువుతూ ఉంటారని చెప్పారు.

## సమోసాలు పోయాయని సీఐడీ విచారణ

సిమ్లా, నవంబర్ 8 (ఆర్ఎన్ఎ) : అక్టోబర్ 21న సీఐడీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమానికి సీఎం సుఖ్‌విందర్ సింగ్ సుఖు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐడీ అధికారులతో కలిసి ఆయన టీ తాగారు. అయితే సీఎంకు సర్వ్ చేసేందుకు ప్రత్యేకంగా ఉంచిన మూడు బాక్సుల సమోసాలు మాయమయ్యాయి. దీంతో సీఐడీ అధికారులు గందరగోళానికి గురయ్యారు. కాగా, సీఐడీ కార్యాలయంలోని మహిళా అధికారిణి ఆ సమోసాల బాక్సులను సీఎం భద్రతా సిబ్బందికి ఇచ్చినట్లు తెలిసింది. దీంతో సీఎం కోసం ఉంచిన ఆ సమోసాలు వారు తిన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై సీఐడీ అంతర్గత దర్యాప్తు జరుపుతోంది.

## సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రధాని మోదీ పోస్టుకు సీఎం రేవంత్ స్పందించారు. మీ విషెస్‌కు ధన్యవాదాలు అని పేర్కొన్నారు. కాగా, ముఖ్యమంత్రిగా తొలి పుట్టినరోజును జరుపుకుంటున్న రేవంత్ రెడ్డి మరికాసేపట్లో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకోనున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం మూసీ పరీవాహక ప్రాంతాల్లో పర్యటించి రైతులతో మాట్లాడుతారు. మూసీ పునరుజ్జీవ యాత్రను ప్రారంభిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు బహిరంగ సభలో పాల్గొంటారు.



## కనీసం ఒక్కరోజైనా నిర్బంధాలు లేకుండా పాలించండి

### మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కనీసం మీరు పుట్టిన ఈ ఒక్క రోజైనా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు లేకుండా పాలన కొనసాగించాలని కోరుకుంటున్నానని చెప్పారు. సీఎం ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భూపాల్ రెడ్డి సహా ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టులు చేసినంత మాత్రాన సీఎం పాదయాత్రకు ప్రజల మద్దతు లభించదని విమర్శించారు. ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ మురికి కూపంగా మారడానికి 50 ఏండ్ల కాంగ్రెస్ పాలన కారణం కదా అని ప్రశ్నించారు. పాదయాత్ర కాదు, పాప పరిహారయాత్ర చేసినా మీ కాంగ్రెస్ పార్టీ పాపం పోదన్నారు. . పేదల గూడు కూల్చింది ఒక దగ్గర, పాదయాత్ర చేసేది మరొక దగ్గరని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఇండ్లు కూల్చి, నల్లగొండలో పాదయాత్ర చేస్తారా అని నిలదీశారు. దమ్మొంటే.. హైదరాబాద్ నుంచి పాద యాత్ర మొదలు పెట్టాలని సవాల్ విసిరారు. మీ పాదయాత్రకు ప్రజల మద్దతే ఉండి ఉంటే, ఈ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎందుకని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీ 11 నెలల పాలనే కాదు, మీ పాదయాత్ర కూడా నిర్బంధాల మధ్య కొనసాగుతుండడం దురదృష్టకరమంటూ విమర్శించారు. అరెస్టులు, అక్రమ నిర్బంధాలు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

భువనగిరి, (క్రైమ్ మిర్రర్): ముఖ్యమంత్రిని అడ్డుకుంటారనే అనుమానంతో బీబీనగర్, వలిగొండ, యాదగిరిగుట్ట, ఆలేరు, చిట్యాల మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని ఆలేరులో హౌస్ అరెస్టు చేశారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అదుపులోకి తీసుకున్నారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. వలిగొండ, సంగెంలో వందలాది మంది పోలీసులను మోహరించారు. కాగా, పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ ఖండించింది. నాయకులు, కార్యకర్తలను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గాన్ని వదిలి, హెలికాప్టర్‌లో పాదయాత్రకు సిద్ధమయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామం నుంచి పాదయాత్రగా బయలుదేరి భీమలింగం, ధర్మారెడ్డి కాల్వలను సందర్శించే విధంగా రూట్‌మ్యాప్‌ను రూపొందించారు. పాదయాత్ర మార్గమధ్యంలో ఆయనకు ఎవరెవరు వంగి దండాలు పెట్టాలి, మెడలో ఎవరు దండలు వేయాలి, హారతులు ఎవరు పట్టాలి, పార్టీ కార్యకర్తల గుంపులు ఎక్కడెక్కడ నిలబడి జై కొట్టాలి.. అనే అంశాలపై ముందస్తుగానే పకడ్బందీ ప్లాన్ చేశారు. ఎంపిక చేసిన రైతులు మాత్రమే ముఖ్యమంత్రితో మాట్లాడేందుకు వీలుగా సమావేశ స్థలాన్ని సిద్ధంచేసి పెట్టినట్టు తెలసింది. రైతు సమావేశంలో సీఎంను ఏఏ ప్రశ్నలు అడగాలనే దాని మీద ఓ ఎంపీ సమక్షంలో ఇప్పటికే వారికి శిక్షణ ఇచ్చినట్టు తెలుస్తున్నది. పతిపక్షాల ఆరోపణలు తిప్పికొట్టడానికి మూసీ పరీవాహక ప్రాంతం వెంట పాదయాత్ర చేస్తానని తొలుత సీఎం రెవంత్‌రెడ్డి ప్రకటించారు.

## నరసింహ స్వామి దగ్గరికి సీఎం రేవంత్ రెడ్డి మోకాళ్ల యాత్ర చేయాలి

### బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): పాదయాత్ర కాదు ముందు యాదగిరి నరసింహ స్వామి దగ్గరికి సీఎం రేవంత్ రెడ్డి మోకాళ్ల యాత్ర చేయాలని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి సూచించారు. రేవంత్ రెడ్డి చేసేది పాదయాత్ర కాదు పాపపు యాత్ర, ప్రాయశ్చిత్త యాత్ర, పశ్చాత్తాప యాత్ర అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో తెలంగాణ ప్రజలకు ప్రతినిధిగా ఉంటూ ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేస్తానని రైతులకు హామీ ఇస్తూ.. ఏకంగా లక్ష్మీనరసింహ స్వామి మీద ఒట్టేశారని ఏనుగుల రాకేశ్ రెడ్డి గుర్తుచేశారు. రాజ్యాన్ని పాలించే రాజు ఒట్టేసే మాట తప్పితే ఆ ప్రభావం, దైవాగ్రహం ప్రజల మీద పడుతుందని చెప్పారు. అందుకే, తెలంగాణలో గత వర్షాకాలం వర్షాలు ఆలస్యంగా పడ్డాయని అన్నారు. ములుగు అడవులు కూడా ఎన్నడూ జరగని విధంగా విధ్వంసమయ్యాయని.. ధామగుండంలో చెట్లు పోతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ నాశనమైందని.. రియల్ ఎస్టేట్ రంగం, వ్యాపారాలు, కొనుగోలు అమ్మకాలు ఎక్కడిక్కడ ఆగిపోయాయని.. మార్కెట్లో రూపాయి తిరిగే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. మూసీ పుట్టిన వికారాబాద్‌లో అడవులు ధ్వంసం చేసి.. మూసీ ప్రవహించే హైదరాబాద్‌లో ఇల్లు కూలగొట్టి వలిగొండలో పాదయాత్ర చేస్తావా అని రేవంత్ రెడ్డిపై ఏనుగుల రాకేశ్ రెడ్డి మండిపడ్డారు. అయినా పాదయాత్ర చేయాల్సింది రైతుల కల్లాల కాడికి, ఛిద్రమైన మా పోచంపల్లి చేనేతల మగ్గాల కాడికి, నిత్యం ఆసుపత్రుల పాలవుతున్న మా గురుకుల విద్యార్థుల దగ్గరకు అని అన్నారు. ప్రజల మద్దతు ఉంటే మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, ఇతర బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఎందుకు అక్రమంగా అరెస్టు చేస్తున్నావని ప్రశ్నించారు.

# మండిపోతున్న వంటనూనెలు

### రోజురోజుకూ పెరుగుదల

### దిగుమతి సుంకాన్ని పెంచిన కేంద్రం



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): వంటనూనెల ధరలు మంటలు మండి పోతున్నాయి. రోజు రోజుకు ధరలు పెరుగుతూ వినియోగదారులకు దడ పుట్టిస్తున్నాయి. పండుగలు, శుభకార్యాల వేళ వంట నూనెల ధరలకు రెక్కలు రావడంతో సామాన్యులు విలవిలలాడుతున్నారు. గత నెల క్రితం లీటరు పామాయిల్ రూ.90లు నుంచి రూ.95లకు, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ. 110-115 లకు ఉండగా ప్రసుత్తం పామాయిల్ రిటైల్ మార్కెట్‌లో లీటర్ రూ. 135లకు, సన్‌ఫ్లవర్ రూ.145 లకు చేరింది. అంతేకాకుండా మన దేశీయ అవసరాలకు పామాయిల్, సన్‌ఫ్లవర్ నూనెలను ఎక్కువ మొత్తంలో దిగుమతి చేసుకుంటున్న సంగతి విదితమే. ఈ క్రమంలో దేశీయంగా పామాయిల్ ధరలు, సాగు పెంచేందుకు గాను ఇటీవల కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని ఒకేసారి 20 శాతం పెంచింది. దీంతో ఒక్క సారిగా వంట నూనెల ధరలు భగ్గుమన్నాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో వేరుశనగ నూనె లీటర్ ధర రూ. 150 నుంచి రూ. 160 ల వరకు, రైస్ బ్రాన్ ఆయిల్ లీటర్ రూ.150ల నుంచి రూ.160ల వరకు, మస్టర్డ్ ఆయిల్ (ఆవనూనె) రూ.200 ల నుంచి రూ. 210 ల వరకు, పూజలకు ఉపయోగించే దీపారాదన నువ్వుల నూనె సైతం లీటర్ రూ.150ల వరకు పెరిగాయి. అంతే కాకుండా 15 లీటర్ల సన్‌ఫ్లవర్ ఆయిల్ టిన్ ధర గత నెలలో రూ. 1,750 లు కాగా ప్రస్తుతం రూ. 2,250 లకు చేరింది. ప్రాంతాలను బట్టి రిటైల్ మార్కెట్‌లో లీటర్‌కు మరో రూ.5 లు అధనంగా భారం పడుతుండటంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ప్రస్తుతం పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో నూనెలపై ఖర్చు మరింత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు భయపడుతున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా మన దేశీయ అవసరాలకు ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకోవడంతో ధరల పెరుగుదల నమోదవుతుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. మన దేశంలో వంట నూనె గింజల ఉత్పతి కేవలం 5 శాతమేనని, విదేశాలనుంచి దిగుమతి మిగితా 95 శాతం దిగుమతి ఉండటంతో పాటు దిగుమతి సుంకాలు, లోకల్ రవాణా చార్జీలు, జీఎస్టీ, వ్యాపారుల కమీషన్, రిటైలర్ లాభాల మార్జిన్‌లు అధనంగా ఉండటంతో ధరలు పెరుగుదలకు కారణాలని వ్యాపారులు పేర్కొంటున్నారు. నూనె గింజలు, పామాయిల్ పంటల సాగును సబ్సిడీతో ప్రోత్సహించాలి మన దేశం 95 శాతం వంట నూనెలను విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. కారణం మనదేశంలో రైతులు నూనె గింజలను పండించకుండా పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర వాణిజ్య పంటలను మాత్రమే పండిస్తున్నారు. నూనె గింజలకు మద్ధతు ధర ఎక్కువగా నిర్ణయించి, రైతులకు విత్తనాలను, ఎరువులను సబ్సీడీపై అందించి నూనె గింజలు, పామాయిల్ సాగును ప్రోత్సహిస్తే ధరలు ఇక్కడ తగ్గే అవకాశం ఉంటుంది. లేకపోతే నూనెల ధరలను నియంత్రించ లేము. నూనెలను విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నంత కాలం పరిస్థితి ఇలానే ఉంటుంది. ప్రభుత్వాలు ఇకనైనా నూనె గింజల సాగుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలి.

# ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజీ

### కేటీఆర్‌తో రేవంత్ కాంప్రమైజ్ : బండి సంజయ్



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, రేవంత్ కాంప్రమైజ్ అయ్యారని.. అందుకే మొన్నటి జన్వాడా కేసును గాలికి వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ.. రేవంత్‌తో కేటీఆర్ ములాకత్ రాజకీయాలు నడిపిస్తున్నారని.. తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆర్ అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటై బీజేపీని మీడియాలో లేకుండా చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ గురించి ఆలోచించే వారెవరూ లేరన్నారు. కాంగ్రెస్‌ను గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటారో పోతారో అనే భయం కేటీఆర్‌కు ఉందన్నారు. ప్రజా సమస్యల మీద కేసీఆర్ స్పందించడం లేదని.. కేటీఆర్ బామ్మర్ది అరెస్ట్ అయితే అధికారులకు ఫోన్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కేటీఆర్ బామ్మర్ది మీద కేసు అయితే ఎమ్మెల్యేలు అంతా వెళ్తారని.. కానీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు అయితే మాత్రం వారిని పరామర్శించరన్నారు. అభ్యర్థి లేడు కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లు, ఆటో వాళ్ల పొట్ట కొట్టింది బీఆర్ఎస్సే అని.. మళ్ళీ వీరే వారి పట్ల సానుభూతి చెప్పేందుకు వెళ్తే వారు నమ్ముతారా అని నిలదీశారు. అందుకే కేటీఆర్‌ను అడ్డుకుంటున్నారన్నారు. ఆందోళనకారులు కూడా ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ వాళ్ళను ఉద్యమాలకు పిలిస్తే మీరే నష్టపోతారన్నారు. బీఆర్ఎస్‌లో హరీష్ రావు ఎంతో కొంత క్రిడిబులిటీ కలిగిన నాయకులని.. అయితే కేటీఆర్ అహంకారి అంటూ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తమాషాలు మానేయాలని హితవుపలికారు. ప్రధాని గురించి కూడా ఏకవచనంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్రమంగా సంపాదించిన డబ్బు వల్లే అహంకారం పెరిగిందని.. ఆయన కళ్ళు నెత్తికెక్కాయంటూ విరుచుకుపడ్డారు. బండి సంజయ్, రేవంత్ ఒక్కటేనని సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. “ కేటీఆర్ గత చరిత్ర ఏంటి.. గతంలో నీవు మీ నాన్న చేసిన వ్యాపారం ఏంటి. ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయి. కేటీఆర్‌కు రాజ్‌భవన్ అంటే గౌరవం లేదు. కేటీఆర్ ఆయనకి ఆయనే మలేసియా పారిపోయాడు అని ప్రచారం చేసుకున్నాడు. నీవు మలేషియా పారిపోయావ్ అనేది ఎంత నిజమో... రాజ్‌భవన్ వేదికగా నీ మీద కుట్ర జరిగింది అనేది అంతే నిజం అయ్యి ఉండొచ్చు. బీజేపీలోకి హరీష్ రావు వస్తానంటే తీసుకోవడం ... నా ఒక్కడి నిర్ణయం కాదు. మాది ఏక్ నిరంజన్ పార్టీ కాదు ... పార్టీలో అంతా కలిసి నిర్ణయం తీసుకోవాలి” అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ సామాజిక న్యాయం పేరుతో వంచన

### దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది

### మండిపడ్డ బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): కాంగ్రెస్ నేతలు సామాజిక న్యాయం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని బిజెపి విమర్శించింది. వారి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. తెలంగాణలో చేపట్టిన కులగణన దేశానికి మోడల్ అవుతుందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పడం విడ్డూరంగా ఉందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు సామాజిక న్యాయం గురించి మాట్లాడటం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఈ మేరకు రాష్ట్ర భాజపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘రాహుల్ గాంధీ ముందు వారి తాత, ముత్తాతలచరిత్ర తెలుసుకోవాలన్నారు. చరిత్ర తెలుసుకొని బడుగు బలహీనర్గాలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి. కాంగ్రెస్ చరిత్ర రేవంత్ రెడ్డికి తెలియదు. కులాల ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించవద్దని అప్పట్లోనే రాష్ట్రాలకు నెహ్రూ లేఖలు రాశారు. బీసీల అభ్యున్నతి కోసం అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎటువంటి బీసీ కమిషన్ ఏర్పాటు చేయలేదు. మండల కమిషన్‌ను ఇందిరాగాంధీ పక్కన పెట్టారు. కుల ఆధారిత రిజర్వేషన్ల వల్ల దేశం బాగుపడదని రాజీవ్ గాంధీ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల ఎనలేని ప్రేమ ఒలక బోస్తున్నారు. అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ రిజర్వేషన్లు ఎత్తివేస్తామని చెప్పి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారో రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.



## తోపులాటలో ఇరుక్కపోయిన మంత్రి

### ఎంతో శ్రమించి బయటకు తీసుకొచ్చిన పోలీసులు

యాదాద్రి, (క్రైమ్ మిర్రర్): స్వయంగా రాష్ట్టానికి మంత్రి అయిన కొండాసురేఖ తోపులాటలో ఇరుక్కుపోయి ఇబ్బందులకు గురయ్యారు. చుట్టూ పోలీసులు, అధికారులు ఉన్నప్పటికీ తోపులాట నుంచి మంత్రిని బయటకు తీయలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి పర్యటనలో ఈ ఘటన చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం యాదాద్రికి చేరుకున్నారు. యాదగిరి గుట్ట ప్రధాన దేవాలయానికి చేరుకున్న సీఎం... యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆపై ఆఖండ దీపారాదన చేశారు. సీఎం వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, విప్ బీర్ల ఐలయ్య ఉన్నారు. అయితే ముఖ్యమంత్రి యాదాద్రి పర్యటన సందర్భంగా పెద్దఎత్తు ఆయన అభిమానులు, కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. సీఎంను చూసేందుకు ఎగబడ్డారు. వారిని నిలువరించేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించారు.

## ఎడిటోరియల్

# మహారాష్ట్రలో హోరాహోరీ

దేశంలోని ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా మహారాష్ట్రలో శాసనసభ ఎన్నికల సమరం సాగబోతోంది. ఈ ఎన్నికలలో ఆరు కీలక పార్టీలు తలపడుతున్నాయి. గతంలో శివసేనను చీల్చి దానిని చికాకు పెట్టిన మోడీకి ఇప్పుడు ఈ ఎన్నికలు సవాల్ లాంటివే. శిసేనను చీల్చి ఏక్‌నాథ్ షిండేను సిఎంగా చేసినా...ఫలితం లేదు. అక్కడి ప్రజలు బిజెపి కూటమికి వ్యతిరేకంగా ఉన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ఇది స్పష్టం అయ్యింది. రాష్ట్రంలో మొత్తం శాసనసభ స్థానాలు 288. ఏ ఒక్క పార్టీకీ రాష్ట్రవ్యాప్తంగా మద్దతు లేదు. ఒక్కో పార్టీకి ఒక్కో ప్రాంతంలో బలం ఉంది. ఈ ఎన్నికలలో పలు అంశాలు ప్రభావం చూపబోతున్నాయి. మరాఠాలు,ఒబిసిల మధ్య వివాదం, ఉల్లి రైతుల డిమాండ్లు, చెరకు పండించే ప్రాంతాలలో ఆందోళనలు? ఇవన్నీ ఓటర్లపై ప్రభావం చూపే అంశాలే. ఈ ప్రాంతంలో చెరకు తోటలు అధికంగా ఉన్నాయి. అవిభక్త ఎన్‌సిపి, కాంగ్రెస్ పార్టీలకు ఇక్కడ మంచి ఆదరణ ఉంది. ఈ ప్రాంతంలోని ఆరు జిల్లాలలో 70 శాసనసభ స్థానాలు ఉన్నాయి. పశ్చిమ మహారాష్ట్ర రాజకీయాలపై సహకార రంగం ప్రభావం ఎక్కువ. 1960 నుండి మహారాష్ట్రను పాలించిన 20 మంది ముఖ్యమంత్రులలో ఐదుగురు ఈ ప్రాంతం వారే. సీనియర్ నేత శరద్ పవార్‌ది కూడా పశ్చిమ మహారాష్ట్రే. 2014 వరకూ ఇక్కడ కాంగ్రెస్-ఎన్‌సిపి కూటమిదే హవా. గత శాసనసభ ఎన్నికలలో అవిభక్త ఎన్‌సిపి 27, కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బిజెపికి 20, శివసేనకు ఐదు స్థానాలు వచ్చాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో ఈ ప్రాంతంలోని మొత్తం 10 స్థానాలలో ఎంవిఎకు 8 సీట్లు లభించాయి. ఇప్పుడు శరద్ పవార్, ఆయన మేనల్లుడు అజిత్ పవార్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. బిజెపి నుండి సీనియర్ నేతలను ఆకర్షించడంలో శరద్ పవార్ విజయం సాధించగలిగారు. రాబోయే శాసనసభ ఎన్నికలలో అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్‌సిపి ఏ మేరకు ప్రభావం చూపుతుందో వేచి చూడాల్సి ఉంది. పశ్చిమ ప్రాంతంలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవాలని ప్రతిపక్ష ఎంవిఎ ప్రయత్నిస్తోంది పోటిలో కాంగ్రెస్, బిజెపి జాతీయ పార్టీలు కాగా శివసేన, శివసేన (యుబిటి), ఎన్‌సిపి, ఎన్‌సిపి (శరద్ పవార్) ప్రాంతీయ పార్టీలు. అధికారంలో ఉన్న మహాయుతిలో బిజెపి 152, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 78, అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్‌సిపి 52 స్థానాలలో అభ్యర్థులను నిలిపాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవిడి)లో కాంగ్రెస్ 102, సేన (యుబిటి) 96, ఎన్‌సిపి ఎస్‌పి) 87 స్థానాలకు పోటీ చేస్తున్నాయి. ఈ రెండు శిబిరాలూ తమ మిత్రపక్షాలైన చిన్న చిన్న పార్టీలకు కొన్ని స్థానాలను వదిలేశాయి. ప్రస్తుతానికి ఇరు పక్షాల పరిస్థితి నువ్వానేనా అన్నట్టుగా ఉందని రాజకీయ విశ్లేషకులు చెప్పారు. లోక్‌సభ ఎన్నికలలో ఎంవిడికి అధిక స్థానాలు వచ్చినప్పటికీ రెండు కూటములకు వచ్చిన ఓట్ల శాతంలో తేడా స్వల్పమేనని అభరు తెలిపారు. మజ్లిస్, ప్రహార్ జనశక్తి పార్టీ (పిజెపి), వంచిత్ బహుజన్ అఘాడీ (విబిఎ), మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్‌ఎస్) వంటి పార్టీలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశాలు లేకపోలేదు. రాజ్ థాకరే నాయకత్వంలోని ఎంఎన్‌ఎస్ మహిమ్‌లో సేన (యుబిటి) ఓట్లకు, నాసిక్‌లో మహాయుతికి నష్టం చేకూర్చవచ్చునని దేశ్‌పాండే అంచనా. హిందూత్వ సంస్థల వేదికగా ఉన్న హిందూ సకాల్ సమాజ్ పలు ప్రాంతాలలో ర్యాలీలు నిర్వహిస్తోంది. ఈ సంస్థ కూడా ఎన్నికల ఫలితాలపై కొంతమేర ప్రభావం చూపే అవకాశం ఉంది. మహారాష్ట్రలో ఆరు ప్రాంతాలు, 36 జిల్లాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలోని నాలుగు జిల్లాలలో కలిపి 35 శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ గిరిజనులు, ఓబీసీలు అధికంగా ఉంటారు. ఓబీసీల ఓట్లు సంఘటితం కావడంతో గతంలో బిజెపి లబ్ది పొందగలిగింది. ఉల్లి పండించే రైతులలో పెల్లుబుకుతున్న ఆగ్రహం మహాయుతిని దెబ్బతీసే అవకాశాలు కన్పిస్తున్నాయి. గత లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి కేవలం రెండు స్థానాలు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్‌కు రెండు, ఎన్‌సిపి (పవార్), శివసేన (యుబిటి)లకు ఒక్కో స్థానం దక్కాయి. గత శాసనసభ ఎన్నికలలో బిజెపికి 13 సీట్లు లభించాయి. ఎన్‌సిపి 7, సేన 6, కాంగ్రెస్ 5 స్థానాలు గెలుచుకున్నాయి. ఉత్తర మహారాష్ట్రలో మజ్లిస్ పార్టీకి రెండు స్థానాలు వచ్చాయి. త సంవత్సరం డిసెంబరులో ఉల్లి ఎగుమతులపై విధించిన నిషేధాన్ని ఈ మేలో తొలగించారు. ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని 40 శాతం నుండి 20 శాతానికి తగ్గిస్తూ కేంద్రం గత సెప్టెంబరులో నిర్ణయం తీసుకుంది. ఈ అంశాలు ఓటర్లపై ప్రభావం చూపవచ్చు. ఐదు జిల్లాలలో విస్తరించి ఉన్న కోస్తా ప్రాంతంలో 39 శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ బాల్ థాకరే నేతృత్వంలోని అవిభక్త శివసేన ప్రభావం ఎక్కువే. థానే ప్రాంతంలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు గట్టి పట్టుంది. ఈ ప్రాంతంలో కూడా మహాయుతి ప్రభుత్వం భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ఆశలు పెట్టుకుంది. గతంలో శివసేనకు కంచుకోటలుగా ఉన్న కొంకణ్, రత్నగిరి, సింధుదుర్గ్‌లో కాలూనాలని బిజెపి ప్రయత్నిస్తోంది. కొన్ని దశాబ్దాలుగా ముంబయి, దాని పరిసర జిల్లాలలో అవిభక్త శివసేనకు మంచి పట్టుంది. బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌పై శివసేన పాతిక సంవత్సరాల పాటు అప్రతిహతంగా ఆధిపత్యం చెలాయించింది. రాష్ట్రంలో కొత్తగా చేపట్టిన పారిశ్రామిక ప్రాజెక్టులను ప్రభుత్వం పొరుగున ఉన్న గుజరాత్‌కు కట్టబెడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రత్యేక విదర్భ రాష్ట్ర ఏర్పాటుకు బిజెపి వ్యూహాత్మకంగా మద్దతు ఇవ్వడం ఆ పార్టీకి బాగా కలిసొచ్చింది. శివసేన వ్యతిరేకించడంతో ఆ ప్రతిపాదన ఎన్నడూ ముందుకు రాలేదు. విదర్భను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానంటూ బిజెపి కొత్త పల్లవి అందుకుంది. 2019 శాసనసభ ఎన్నికలలో బిజెపికి 29, శివసేనకు 7 సీట్లు వచ్చాయి. ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో విదర్భలోని 10 స్థానాలలో ఎంవిఎకు 7 సీట్లు లభించాయి. ఆర్‌ఎస్‌ఎస్ కేంద్ర కార్యాలయం ఈ ప్రాంతంలోని నాగపూర్‌లోనే ఉంది. బిజెపికి చెందిన గడ్కరీ, ఫడ్నవీస్ వంటి ప్రముఖ నేతలు ఇక్కడి వారే. సోయాబీన్, పత్తి పండించే రైతులకు పెట్టుబడి వ్యయం అధికంగా ఉండడం ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# భారత్‌తో బంధం బలపడేనా?

అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ మరోమారు ఎన్నిక కావడంతో..ఇప్పుడు మనదేశం కోణంలో చూస్తే సంబంధాలు బలంగానే ఉండే అకాశం ఉంది. ట్రంప్‌తో ప్రధాని మోడీకి మధ్య మంచి మిత్రుత్వం ఉన్న కారణంగా ఆశాజనకంగా ఉంటుందన్న అంచనాలు మొదలయ్యాయి. అయితే ప్రధానంగా హెచ్-1 వీసాలు, గ్రీన్ కార్డులు, ఉద్యోగావకాశాలు వంటి వాటిపైనే యువత దృష్టి సారిస్తోంది. నిజానికి ఇప్పుడు ఉద్యోగ భద్రత అన్నది అమెరికాలో లేకుండా పోయింది. ఏ రోజు ఎవరిని ఊడబెరుకుతారో అన్నది సమస్యగా మారింది. ఈ అంశాల్లో మోడీ కూడా ట్రంప్‌తో అమరమరికలు లేకుండా మాట్లాడాలి. అమెరికాకు మళ్లీ స్వర్ణయుగాన్ని తీసుకువస్తానని అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే చెప్పారు. నిజానికి రాజకయాంగా మార్పు జరిగి నప్పుడు ప్రపంచంలో ఏ దేశంలో అయినా కొత్త ఆశలు పుట్టుకుని వస్తాయి. అగ్రరాజ్యం అమెరికాలో కూడా ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. ఈ రాజకీయ మార్పు అమెరికాను మళ్లీ గొప్పదిగా చేసేందుకు దోహదం చేయగలిగితే..అది ప్రపంచ దేశాలపైనా ప్రభావంచూపుతుంది. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అతిపెద్ద రాజకీయ ఉద్యమంగానే చూడాలి. బైడెన్ వయసు మీద పడడంతో సరిగ్గా నిర్ణయాలు తీసుకోలేక పోయారు. అలాగే కమలా హారిస్ కూడా అధ్యక్షుడిని ప్రభావితం చేసి ధృఢమైన నిర్ణయాలకు అడుగువేయలేక పోయారు. ఇది ఓ రకంగా సగటు అమెరికన్లను కలచి వేసిందనే చెప్పాలి. అందుకే గతంలో ఎప్పుడూ లేనంతగా అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని ట్రంప్ చేజిక్కించుకున్నారు. అందువల్ల ఈ విజయానికి మరింత ప్రాముఖ్యత ఉంది. అమెరికా ను బలంగా, సురక్షితంగా, సుసంపన్నంగా చేసేవరకు విశ్రమించబోనని కూడా ట్రంప్ ప్రకటించారు. దేశాన్ని తీర్చిదిద్దే ప్రయత్నంలో, తన కర్తవ్య నిర్వహణలో ప్రజలంతా చేతులు కలపాలని కోరుతున్నట్లుగా కూడా ట్రంప్ ప్రకటించారు. అమెరికా చరిత్రలో ఎప్పుడూ లేనంతగా ప్రజలు ఏకపక్షంగా ట్రంప్ విజయానికి దోహదపడ్డారు. భిన్నమైన సంస్కృతులు నేపథ్యాలున్నవారు ఉమ్మడి లక్ష్యాల కోసం ఏకతాటిపైకి రావడం చరిత్రాత్మకం. ప్రజలకిచ్చిన వాగ్దానాలు పూర్తిచేయడంలో ఏ శక్తీ తనను ఆపజాలదని ట్రంప్ కూడా ధృడంగానే ఉన్నారు. అసలైన అమెరికన్లకు దేశంలో ఉద్యోగ అవకాశాలు దక్కకుండా పోతున్నాయనీ, అమెరికా ఉత్పత్తుల అమ్మకాలకు అన్నిచోట్ల అడ్డంకులు ఎదురవుతున్నాయన్నదే ట్రంప్ నినాదం. తొలిసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు కూడా ఆయన ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ట్రంప్ పదేపదే చెబుతు న్నట్లుగా.. అమెరికా ఎదుర్కొంటున్న ఈ సమస్యకు కారణం నాలుగు దశాబ్దాలుగా ఆ దేశ పాలకులు అనుసరించిన విధానాలేనని చెప్పవచ్చు. అలాగని అమెరికా మీద ఆధారపడ్డ ఇతర దేశాల వారిని చులకన చేయడం కూడా మంచిది కాదు. అన్ని దేశాల ఆర్థిక విధానాలను నయానా భయాన సరళీకరించి విదేశీ పెట్టుబడులకు ద్వారాలు తెరిచేలా చేసింది అమెరికా విధానకర్తలే. 1990ల నుంచి బాగా ఊపందుకున్న



ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఒక దశ దాటిన తర్వాత అవసరమైన స్థాయిలో అమెరికన్ యువతకు ఉద్యోగాలను సృష్టించలేదు. ఈ రంగంలో కూడా చౌకగా లభ్యమయ్యే ఆసియా నిపుణులే ఎక్కువగా లబ్ది పొందారు. ఇటీవల వచ్చిన కృత్రిమ మేధో సాంకేతిక పరిజ్ఞానం కూడా ఊడిపోయే ఉద్యోగాలతో పోల్చితే సృష్టి అయ్యే ఉద్యోగాల సంఖ్య తక్కువే. కోవిడ్ అనంతరం ఐటీ రంగంలో హేమాహేమీలు అనదగిన కంపెనీలు కూడా పోటీలు పడి ఉద్యోగులను తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ ప్రధానంగా మధ్యతరగతి శ్వేత జాతీయులను ఆకర్షించడమే లక్ష్యంగా చేసుకుని రాజకీయాలను మొదలుపెట్టారు. మొదటిదఫా అధ్యక్ష ఎన్నికల్లో పోటీపడేనాటికే ఆ దిశలో అడుగులు వేసి విజయం సాధించారు. శ్వేతజాతి మధ్యతరగతికి ఉద్యోగ అవకాశాలు దక్కకపోవటానికి విదేశాలే కారణమని దుమ్మెత్తిపోశారు. తన ఉత్పత్తులతో అమెరికా మార్కెట్‌ను ముంచెత్తిన చైనాతో మొదలుపెట్టిన రాజకీయయుద్ధంలో అవసరమను కున్న చోట భారత్‌నీ లాగారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ విపరీతంగా దిగుమతి సుంకాలు విధిస్తోందని విరుచుకుపడ్డారు. తాజా ఎన్నికల్లో అయితే మంచి జీతాలుండే ఉద్యోగాలన్నిటినీ భారతీయులు కొట్టేస్తున్నారనీ ఆక్షేపించారు. వివిధ రంగాల్లో అమెరికా ఆధిపత్యం తగ్గటానికి, ఉద్యోగాల క్షీణతకు ఇతర దేశాల చర్యలే కారణమన్నట్లుగా ఆయన చేసిన ప్రచారానికి లక్ష్యం శ్వేత జాతీయులను ఆకర్షించడమే. అమెరికా జనాభాలో 60 శాతానికి కాస్త అటుఇటుగా ఉన్న శ్వేతజాతీయులను తనవైపు తిప్పుకోవటంలో మొదటిసారిలాగే రెండోసారి ట్రంప్ విజయం సాధించారు. శ్వేతజాతీయుల ఆధిపత్యానికి ముప్పు ముంచు కొస్తుందనే ఒకరకమైన భయాన్ని, ఆందోళనను కలిగించటంలో ట్రంప్ సఫలీకృతమయ్యారు. ఉద్యోగ భద్రతను, ఉద్యోగ కల్పనను తగినంత ఇవ్వలేని ఆర్థిక వ్యవస్థ అభద్రతా సమాజాన్ని సృష్టిస్తుంది. కాలం గడుస్తున్న కొద్దీ రాజకీయ నాయకుల్లో మార్పుని చూడటం సహజం. కానీ ట్రంప్‌ని నిశితంగా చూసిన వారెవరూ ఆయన ఆలోచనల్లో మార్పు వచ్చిందని భావించటం లేదు. నియంతలే కాకుండా, ప్రజాస్వామ్య ఎన్నికల ద్వారా అధికారం చేపట్టి నియంతృత్వ పోకడలను ప్రదర్శిస్తున్న నేతలు ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టటాన్ని తమకు సానుకూలంగా భావిస్తున్నారు. రష్యా అధినేత పుతిన్ కొంత ఊపిరి పీల్చుకునే అవకాశం ఉంది. రష్యా పెట్టే షరతులకు ఉక్రెయిన్ అంగీకరించేలా చేసి యుద్ధాన్ని విరమింపచేస్తానని ట్రంప్ బహిరంగంగానే ప్రకటించారు. ఇజ్రాయెల్ నేత నెతన్యాహుకు కూడా ట్రంప్ పట్ల వ్యతిరేకత ఉందని చెప్పలేం. హమాస్ నిర్మూలన పేరుతో గాజాలో సాగుతున్న నరమేధాన్ని ఆపేలా ట్రంప్ తనపై ఒత్తిడి తెస్తారని ఇజ్రాయెల్ పాలకవర్గాలూ భావించటం లేదు. వీటన్నిటికంటే ముఖ్యమైంది వాతావరణ మార్పులపై కార్యాచరణ. అసలు వాతావరణ మార్పులే ప్రమాదకరంగా లేవనీ ప్రమాదకరమని ప్రచారం చేసే వాళ్లవి డొల్ల వాదనేనని ట్రంప్ అనేకసార్లు ఈసడించారు. ప్యారిస్ వాతావరణ ఒప్పందం నుంచి అమెరికా వైదొలుగుతున్నట్లు తాను గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడే ప్రకటించారు. పాత వైఖరికే కట్టుబడి ట్రంప్ వ్యవహరిస్తే ప్రపంచానికి వాతావరణపరంగా గడ్డుకాలం తప్పదనే అనుకోవాలి. మొత్తంగా భారత్‌తో ఉన్న సంబంధాల విషయంలో పెద్దగా కఠిన వైఖరిని ప్రదర్శించే అవకాశం ఉండకపోవచ్చు.

## అంతర్జాతీయంగా కొనుగోళ్ల మద్దతులో క్షీణత

### స్వల్పంగా తగ్గుతున్న బంగారం ధరలు

ముంబై,నవంబర్7(ఆర్‌ఎన్‌ఎ): అక్టోబరులో ఎన్నడూ లేనంత గరిష్ఠస్థాయులకు బంగారం, వెండి ధరలు చేరినా..కొనుగోళ్ల మద్దతు లేకపోవడంతో మెల్లగా దిగి వస్తున్నాయి. అయితే పెరిగనప్పుడు ఉన్న దూకుడు దిగి రావడంలో కనిపించచడం లేదు. దీంతో బంగారం ఇప్పటికీ కరీదైనదిగానే ఉంది. అంతర్జాతీయంగా, దేశీయంగా గిరాకీ తగ్గడంతో బంగారం, వెండి ధరలు కొంతమేర దిగి వచ్చాయి. డాలర్ విలువ ఎన్నడూ లేనంత గరిష్ఠస్థాయి అయిన రూ.84.30కు చేరింది. మనదేశం బంగారం దిగుమతులకు పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడి ఉన్నందున, డాలర్ల రూపేణానే అంతర్జాతీయంగా కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఫలితంగా ఇతర దేశాల్లో బంగారం ధరలు బాగా తగ్గినా, మనదేశంలో ఆ మేర ప్రయోజనం మన కొనుగోలుదార్లకు ఉండటం లేదు. అంతర్జాతీయ విపణిలో ఔన్సు (31.10 గ్రాములు) బంగారం ధర బుధవారం ఒక్కరోజే 75 డాలర్ల మేర తగ్గి 2660 డాలర్లకు చేరింది. ఫలితంగా హైదరాబాద్ బులియన్ విపణిలో బుధవారం 10 గ్రాముల మేలిమి (999 స్వచ్ఛత) బంగారం ధర రూ.80,000 కంటే దిగి, రూ.79,100కు పరిమితమైంది. కిలో వెండి ధర కూడా రూ.92,700కు చేరింది. పసిడి ఔన్సు గరిష్ఠంగా అక్టోబరు 30న 2801 డాలర్లకు చేరింది కూడా. ఆ పరిస్థితుల్లో దేశీయంగా 10 గ్రాముల మేలిమి బంగారం ధర రికార్డు స్థాయిలో రూ.82,000కు చేరింది. కిలో వెండి ధర రూ.1.02 లక్షలను అధిగమించింది కూడా. ఫలితంగా దేశీయంగా ఈ లోహాల అమ్మకాలు గణనీయంగా తగ్గాయని బులియన్ సంఘాలు చెబుతున్నాయి. దీపావళి ముందొచ్చే ధన త్రయోదశి సందర్భంగా కూడా బంగారం అమ్మకాలు గతేడాదితో పోల్చుకుంటే 15? తగ్గాయని అంచనా. పాత ఆభరణాలు మార్చుకుని, కొత్తవి కొనుగోలు చేసుకునే వారు పెరిగారని బులియన్ సంఘాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయ విపణిలోనూ

బంగారం, వెండిపై లాభాల స్వీకరణ జరుగుతోంది. అధిక ధరల వద్ద కేంద్రబ్యాంకులు కూడా బంగారం కొనుగోళ్లను నిలిపేశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్

# ఆందోళనకరంగా అంతర్జాతీయ పరిణామాలు

**ఉద్యోగాల కోతతో భారతీయులపై ప్రభావం**

**గుబులు పుట్టిస్తున్న హెచ్1 బి వీసాల వ్యవహారం**




దేశంలో నిరుద్యోగం తాండవిస్తున్న వేళ అంతర్జాతీయ పరిస్థితులు కూడా భారతీయులకు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రధానంగా అమెరికా తదితర దేశాల్లో పనిచేస్తున్న వారికి ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. ట్విట్టర్,మెటా తదితర సంస్థల్లో పరిణామాలతో చాలామంది రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. ట్విట్టర్ లో ఉద్యోగం కోల్పోయిన అమెరికాలోని మనోళ్లకు కొత్త చిక్కు వచ్చి పడింది. హెచ్ 1బీ వీసాపై అక్కడ ఉంటున్న మనోళు ... రెండు నెలల్లోగా కొత్త ఉద్యోగంలో చేరాలి. లేదంటే అమెరికా వదిలి వెళ్లిపోవాల్సి ఉంటుంది. దీంతో ట్విట్టర్ తదితర సంస్థల్లో ఉద్యోగం కోల్పోయిన మనోళ్లందరూ కొత్త జాబ్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అమెరికాలోని కంపెనీలు నాన్ ఇమిగ్రెంట్ వీసా హెచ్ 1బీ కింద ఇతర దేశాల ఎంప్లాయీస్‌ను తీసుకుంటాయి. ఈ వీసా కింద ఎక్కువ శాతం మన దేశం, చైనా వాళ్లే వెళ్తుంటారు. హెచ్-1బీ వీసాతో మూడేండ్ల పాటు అమెరికాలో ఉండొచ్చు. ఈ గడువు పొడిగించుకునే అవకాశం కూడా ఉంది. మొత్తం మీద ఆరేండ్లకు మించి ఉండరాదు. అయితే చట్ట ప్రకారం.. ఉద్యోగం లేకుండా హెచ్ 1బీ వీసాపై అమెరికాలో ఉండడానికి వీల్లేదు. ఈ వీసా ఉండి ఉద్యోగం కోల్పోయిన వాళ్లు రెండు నెలల వరకు దేశంలో ఉండొచ్చు. అంతలోపు వేరే ఉద్యోగంలో చేరాలి. లేదంటే దేశం వదిలి వెళ్లాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఎక్స్‌లో ఎంతమందిని కంపెనీ తొలగించిందనేది స్పష్టత లేదు. ఒకవేళ కొత్త జాబ్ దొరకకున్నా హెచ్ 1బీ వీసాదారులు అమెరికాలో ఉండేందుకు ఒక అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. వాళ్లు బీ2 వీసాకు మారాలని సూచిస్తున్నారు. ఇది విజిటర్ వీసా. దీనిపై గరిష్టంగా 6 నెలలు అమెరికాలో ఉండొచ్చు. ఆ తర్వాత కొన్ని నెలలు పొడిగించుకునే అవకాశం కూడా ఉంది. 45 రోజుల్లోగా జాబ్ దొరక్కపోతే బీ2 వీసాకు దరఖాస్తు చేసుకోవాలి. దీంతో మాజీ ఉద్యోగులకు కొంత టైమ్ దొరుకుతుంది. అప్పుడు కొత్త జాబ్ చూసుకొని మళ్లీ హెచ్ 1బీకి మారిపోవచ్చు. అయితే బీ2 వీసాపై ఉద్యోగం చేసేందుకు అవకాశం లేదు. ఈ టైమ్‌లో బతికేందుకు అవసరమైన డబ్బులు సమకూర్చు కోవాలని యూఎస్ ఇమిగ్రేషన్ సూచిస్తోంది. కాగా, మాజీ ఉద్యోగులు కొంద రు వర్సిటీల్లో అడ్మిషన్లకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఫేస్ బుక్ మాతృసంస్థ మెటా భారీ సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ వారంలోనే వేలాది మంది ఉద్యోగుల్ని ఇంటికి సాగనంపేం దుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే దీనిపై స్పందించేందుకు మెటా నిరాకరించింది. సెప్టెంబర్ క్వార్టర్ లో నిరాశజనక ఫలితాలు నమోదవుతాయని భావిస్తున్న మెటా వచ్చే ఏడాది నాటికి కంపెనీ స్టాక్ వాల్యూ 67బిలియన్ డాలర్ల మేర తగ్గుతుందని అంచనా వేస్తోంది. ఈ ఏడాది ఇప్పటికే మెటా అర ట్రిలియన్ డాలర్ల మేర నష్టాన్ని మూటగట్టుకుంది. దీనికి తోడు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిరేటు తగ్గడం, టిక్ టాక్ నుంచి ఎదురవుతున్న పోటీ, యాపిల్ ప్రైవసీ పాలసీలో చేసిన మార్పులు, మెటావర్స్ కోసం భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టాల్సి ఉండటం తదితర అంశాలు తలకు మించిన భారాన్ని మోపుతున్నట్లు మెటా చీఫ్ జూకర్ బర్గ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక మెటావర్స్ కోసం భారీ మొత్తంలో పెడుతున్న పెట్టుబడి నుంచి పదేళ్ల తర్వాత గానీ రాబడి వచ్చే అవకాశం లేదు. కాస్ట్ కట్టింగ్‌లో భాగంగా ఉద్యోగ నియామకాలను పక్కన బెట్టడంతో పాటు ఉన్న ఉద్యోగులను సైతం సాగనంపాలని అనేక కంపెనీలు నిర్ణయించినట్లు సమాచారం. ఇలాంటి పరిస్తితి అమెరకిన్లకైనా, మనకైనా తట్టుకోవడం కష్టం.

# ప్రజలకు ఇబ్బంది కరంగా మారిన రెడీ మిక్స్ ప్లాంట్‌ను తొలగించాలి



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలకు ఇబ్బందికరంగా కొనసాగిస్తున్న రెడీ మిక్స్ ప్లాంట్‌ను తొలగించాలని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు సీతారాం ధూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్ పరిధిలోని మై హోమ్ అవతార్, హాల్ మార్క్ విసీనియాలో దాదాపు 15 వేల మంది జనాభా ఉంటారన్నారు. అతి దగ్గరలో నెలకొల్పిన బిల్డర్ వాసవి అట్లాటిస్ పేరుతో క్యాప్టివ్ రెడీ మిక్స్ ప్లాంట్‌కి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్మిషన్ ఇచ్చారన్నారు. ప్రస్తుతం ఆర్టిసీ కాంక్రీట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతులకు వ్యతిరేకంగా చుట్టు పక్కల ఉండే ప్రజానీకానికి కాలుష్యం వెలజల్లుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రెడిమిక్స్ కాంక్రీట్ ప్లాంట్ పునరుద్దరణ ఫలితంగా చిన్న పిల్లలు, వృద్ధులు నానా రకాల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. భారీ వాహనాల రాకపోకల దృష్ట్యా ఉన్న రహదారి కాస్తా పూర్తిగా దెబ్బతిన్నందు వలన ప్రస్తుతం పాఠశాల వాహనాలు సైతం తిరగ లేక పిల్లలు పెద్దలు అందరూ నరక యాతన పడుతున్నారన్నారు. ఇదే విషయాన్ని కాలుష్య నియంత





## డోర్ స్టిక్కరింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కమీషనర్ శరత్‌చంద్ర

గండిపేట్(క్రైం మిర్రర్): సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమంలో భాగంగా డోర్ స్టిక్కరింగ్ ప్రక్రియను బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర శుక్రవారం సందర్శించి పరిశీలించారు. 3వ వార్డులో కుక్కల మాన్యం, శాంతినగర్ కాలనీ, 6వ వార్డులో మధుపార్క్, అపార్ట్‌మెంట్‌లలో పరిశీలించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, మేనేజర్ ఈ.మంజులత, ఆర్ఐ కె.శివకుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దుకాణాల్లో మున్సిపల్ అధికారుల తనిఖీలు




గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్‌లోని దుకాణాల్లో మున్సిపల్ అధికారులు తనిఖీలు చేపట్టారు. వెంకటేశ్వర కిరణ జనరల్ స్టోర్‌లో తనిఖీలు చేపట్టారు. ఎక్సపైరీ పూర్తి అయిన కూల్ డ్రింక్స్‌ను అధికారులు గుర్తించారు. షాపు యజమానికి రూ.1000 జరిమానా విధించి మరోకసారి ఇలాంటి నిర్లక్ష్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ కె.శివకుమార్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో బిల్ కలెక్టర్ సైదులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేలో పంచాయతీ కార్యదర్శుల కీలక పాత్ర




క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కోడి రెక్క శైలజ తెలిపారు. శుక్రవారం ఈ సర్వేలో భాగంగా ఇంటింటి సర్వే కార్యక్రమం చేపట్టి సర్వే స్టిక్కర్లు అతికించే పని చేశారు. నేటి నుండి సర్వే అధికారిక విధాన ప్రకారం, ప్రజల వివరాలను సిబ్బందితో కలిసి పారదర్శకంగా సేకరిస్తామని శైలజ అన్నారు. ప్రజలంతా ఈ సర్వేకు సహకరించాలని, సమగ్ర సమాచారాన్ని అందించి ప్రభుత్వానికి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.






## ఎంజీఐటీ కళాశాల ఆధ్వర్యంలో మహారాజ్‌పేట్‌లో ఉచిత కంటి పరీక్షల శిబిరం

గండిపేట్(క్రైం మిర్రర్): మహాత్మ గాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 5వ రోజు స్పెషల్ క్యాంప్‌ను మహారాజ్‌పేట్ గ్రామంలో నిర్వహించారు. శుక్రవారం గ్రామంలో ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు. అమెరికన్ లెసర్ ఐ ఆసుపత్రి వారి సహకారంతో డాక్టర్ సందీప్, నవీన్, డాక్టర్ ఒబులేష్‌లు పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సహకారంతో గ్రామంలో ఉచితంగా కంటి సంబంధిత పరీక్షలు ఉన్ని ఉచితంగా చేసి దానికి సంబంధించిన వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.బాల్‌రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న ఘటన సీఎం రేవంత్‌రెడ్డిదే

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

హైదర్‌గూడలో యూత్ కాంగ్రెస్ అ్యధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న ఘటన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దక్కుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణి, రక్తదాన శిభిరం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అత్యిథిగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు చెల్లా నర్సింహ్మారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## శానిటేషన్ డ్రైవర్లలు సమయ పాలన పాటించాలి

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర

గండిపేట్(క్రైం మిర్రర్): శానిటేషన్ డ్రైవర్లలు సమయ పాలన పాటించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని కాళిమందిర్ సమీపంలో ఉదయం 5 గంటలకు శానిటేసన్ డ్రైవర్లతో ఆయన సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు సమయ పాలన పాటించాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావద్దన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ ఆదేశాలను విస్మరించి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు సమగ్ర సర్వేకు సహకరించాలి

### రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ ఉపకమీషనర్ రవికుమార్




గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలు సమగ్ర సర్వేకు సహకరించాలని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ ఉపకమీషనర్ రవికుమార్ కోరారు. శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని దళిత బస్తీలో హౌజ్ లిస్టింగ్ సర్వే, స్టిక్కరింగ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి వద్దకు వచ్చే ఎన్యుమరేటర్లకు సహకరించాలన్నారు. పూర్తి వివరాలను సమగ్రంగా నమోదు చేసుకుంటారని తెలిపారు. ఏదైనా సందేహాలు ఉంటే అప్పుడే నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్‌ముదిరాజ్



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కిస్మత్‌పూర్ శూనెమ్ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో వద్ధులకు, అనాథ పిల్లలకు పండ్లు, పలహారం పంపిణి చేశారు. డిప్యూటీ మేయర్ పి.రాజేందర్‌రెడ్డి, టింకురెడ్డి, ఏ%–%బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్, తలారి ప్రేమ్, బోగాల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హజరై వృద్ధులతో అనాథ పిల్లలతో కలిసి కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో ఎప్పుడు ముందుంటారన్నారు. ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసి పేద ప్రజలకు అందిస్తున్నారన్నారు. రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి మరింత ఆదరణ పెరుగుతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల అబద్ధపు మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌చారి, నర్సింగ్‌రావుముదిరాజ్, సంతో ముదిరాజ్, రవికాంత్‌రెడ్డి, కుమార్, ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చట్ట భద్రత లేని కుల గణన సర్వే- ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు



గండిపేట్(క్రైం మిర్రర్):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కుల గణన సర్వేకు వ్యతిరేకం అసలు కాదని దళిత గిరిజన వెనుక బడిన తరగతులకు లబ్ధి పొందే విధంగా ఉంటే బాగుంటుందని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన కుటుంబ సర్వే పేరిట రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేయడమే కాకుండా ఈ ప్రక్రియ ఎందుకు చేస్తున్నారో ఎవరికి అర్థం కావడంలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన 6 గ్యారంటీల ఉసెత్తకుండ ఈ సర్వే మాత్రం భారత దేశానికే రోల్ మాడల్ గా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నాయకుడు రాహుల్ గాంధీ చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. భారత రాజ్యాంగం లోని షెడ్యూల్ 7 జాబితా 1 లోని ఎంట్రీ 69 ప్రకారం కార్య నిర్వాహక అధికారాలను నిర్ణయించేది, సెన్సస్ చట్టం 1948 ప్రకారం భారత యూనియన్ యొక్క కేంద్ర ప్రభుత్వానికి, పార్లమెంటుకు మాత్రమే జనాభా లెక్కల అధికారాన్ని కలిగి ఉన్నదనీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కుల గణన సర్వేకు చట్టబద్ధత లేదని, ఇట్టి సర్వే లోని విస్తృతమైన ప్రశ్నావళితో తెలంగాణా పౌరుల గోప్యతా హక్కును ప్రభావితం చేస్తు, ఇప్పటి వరకు వ్యక్తిగత వివరాలు బయట పెట్ట నటువంటి విశయాలైన, ఎవరికి ఎంత భూమి ఉంది, ఎన్ని ఆస్తులు కలిగి ఉన్నారని, రాజకీయ పదవులు అనుభవించిన వివరాలు వంటి విషయాలు అడుగు తున్నారంటే దీని వెనుక ఏదో కుట్ర దాగున్నట్లు అనిపిస్తుందని పై పెట్టు సేకరించిన వివరాలన్నింటిని గోప్యంగా ఉంచుతామని నమ్మబల్కడం ఎంత వరకు సబబొ సదరు అధికారులే తెలియ జేయాలని, నిజంగా కుల గణన పేరిట బీ.సీ లకు గాని ఎస్సీలకు గాని ఎస్టీలకు గాని ఏమైనా మేలు చేయాలను కుంటే కులం ఏమిటి, రేషన్ కార్డు ఉందా, ఇప్పటికే తెల్ల కార్డు ద్వారా ఏదైనా పథకం పొందు తున్నారా, గ్యాస్ కనెక్షన్ ఉందా, కులవృత్తుల వారు అయితే ప్రభుత్వం ద్వారా ఏమన్నా సాయం పొందారా, ప్రభుత్వ పథకాల ద్వారా లాభాలు పొందుతున్నారా, సొంతం ఇల్లు ఉందా, ప్రభుత్వ ఉద్యోగం ఉందా ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారా లేక వ్యాపారమా అనే వాటిని అడిగితే ఒక బీ.సీ బిడ్డగా స్వాగతిస్తానని కానీ పూర్తి స్థాయిలో ఒక నేరస్తుని వివరాలు తెలుసుకునే విధంగా, కోర్టులో సాక్షా ధారాలు నిరూపించ దానికి తీసుకునే విధంగా అవసరం లేని విషయాలు కూడా తెలుసు కోవడంలో మర్మమేమిటో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ చట్టం ప్రకారం జనాభా లెక్కలను నిర్వహిస్తుందో రాష్ట్ర ప్రజలకు మీరు సేకరిస్తున్న వివరాల ద్వారా ఏమి మేలు చేస్తారో సవివరముగా తెలియ పరుస్తూ ముందుకు సాగాలని, తత్వార లేనియెడల తెలంగాణ రాష్ట్ర పథకం యొక్క సర్వే పేరుతో ఫారమ్ నింపడం, సమాచారం ఇవ్వడం తప్పని సరి అని అను కోవడం లేదని, ఇట్టి సర్వే జనాభా లెక్కల పరిగణన చట్టం కిందకు రాదని దరిమిలా చట్టం, జరిమానాలు సర్వేకు వర్తించవని అన్నారు.





## డీటీఎఫ్ మండల కమిటి ఎన్నిక

నూతనకల్(క్రైమ్ మిర్రర్): డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటిఎఫ్) మండలశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. ఎన్నికలఅధికారిగా జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య,ఎన్నికల పరిశీలకులుగా ఎండి సిద్ధిక్ పాషా వ్యవహారించారు.మండల శాఖ అధ్యక్షులుగా ఇరుగు యాదగిరి ఉపాధ్యక్షులుగా సుధీర్,బి. మంగు.జయమ్మ ప్రధాన కార్యదర్శిగా దామల్ల వెంకన్న,కార్యదర్శులుగా పి నర్సింహా చారి.ఎం. సైదులు, కె.మురళి,ఆర్.రవి,ఆడిట్ కమిటి కన్వీనర్ గా ఎన్.శ్రీనివాస్ ఆడిట్ కమిటీ సభ్యులుగా ధనమ్మ,బి. సుధీర్ కుమార్,జిల్లా కౌన్సిలర్లు గా ఎండి సిద్ధిక్ పాషా, జె. అబ్రహం,బయ్య దేవేందర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వచ్చినా ఉద్యోగుల సరెండర్, డి ఏ, జి. పి ఎఫ్ పార్ట్ ఫైనల్,టి ఎస్ జి ఎల్ ఐ లాంటి అన్ని బిల్లులు ఇంకా పెండిగులో నే ఉండిపోవడం బాధాకరం అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఉద్యోగుల తల్లిండ్రులకు ఆసరా పెన్షన్ వెంటనే ఇవ్వాలి అన్నారు.కంటితుడుపు చర్యగా ఒక డి ఏ తో సరిపుచ్చ కుండా అన్ని పెండింగ్ డిఎ లు చెల్లించాలి శశాంక్ అన్నారు.గడువు దాటినా పి ఆర్ సి అడగొద్దు ఉద్యోగులు అనడం సరికాదన్నారు.

## అల్కాపూర్ మహాత్మాగాంధీ పార్కులో కార్తీకమాసం వన భోజనాలు



గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ మహాత్మాగాంధీ పార్కులో శుక్రవారం సామూహికక వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు శ్రీ లలిత సహస్రనామం, సౌందర్యలహరి, లింగాష్టకంం, శివానందలహరి తదితర ఆధ్యాత్మిక పరంగా ఏర్పాటు చేసిన సంకీర్తనలతో కార్యక్రమాన్ని అతి వైభవంగా జరుపుకున్నారు. అనంతరం సహపంక్తి భబోజనాలను కొసరి కొసరి వడ్డించుకుంటూ సమిష్టి భోజనంలో పాల్గొన్నారు. ఈ విధంగా గత అర్ధశబ్ధ కాలంగా మహిళలు నిర్వహించుకుంటున్నట్లు ఆర్గనైజర్ పద్మ, బొల్లి శెట్టి సుగుణలు తెలిపారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

### నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు ముందుకు వచ్చి సహకరించాలని నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ ఉషారాణి కోరారు. శుక్రవారం అధికారులు చేపడుతున్న ఇంటింటి సర్వే, స్టిక్కరింగ్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించి వారి వివరాలను సేకరించాలన్నారు. నిదానంగా ప్రతి దానిని పూర్తి చేయాలన్నారు. ప్రజలు అధికారులకు పూర్తిగా సహకరించినప్పుడే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విజయవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బస్వరాజ్, ఎన్యుమరేటర్ సోనీ, రాఘవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గండిపేట్(క్రైం మిర్రర్): మైలార్దేవ్‌పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో దుర్గా నగర్ విద్యుత్ ఫీడర్ పరిధి లో గల ప్రాంతాలైన వినాయక నగర్ దుర్గా నగర్ గణేష్ నగర్ శాంతినగర్ దుర్గా హిల్స్ ప్రాంతాలలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు, బృందావన్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన టాటానగర్ బృందావన్ కాలనీ ప్రగతి కాలనీ లలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు,రీగల్ గార్డెన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన అయేషా కాలనీ, అలీ నగర్, అహ్మద్నగర్, మిలాన్ కాలనీ, తమిళ్ బస్తి ప్రాంతాలలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## మణికొండలోని అల్కాపూర్ చౌరస్తాలో చైర్మన్ కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు



గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజా సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నారని మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకోని అల్కాపూర్ చౌరస్తా జంక్షన్‌లో బాణాసంచ కాల్చి, భారీ కేక్ కట్ చేసి నాయకులతో కలిసి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు జితేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్, కౌన్సిలర్లు లక్ష్మినారనాయణ, రామకృష్ణారెడ్డి, పురుషోత్తం, తాజ్‌భాయ్, సీనియర్ నాయకులు నరేష్, ముత్యాలు, శ్రీరాములు, రాజు, కె.రవికాంత్, పిట్లల సత్యనారాయణ, మహేష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్, మైనార్టీ అధ్యక్షురాలు షేక్ హాజీ, మహిళా అధ్యక్షురాలు కె.శ్రావణ్, కె.పవన్, పృధ్వీరాజ్, కె.కార్తీక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమేష్, బషీర్, ప్రభావతి, శ్రీనివాస్, పద్మశ్రవణ్, మహేందర్‌రెడ్డి, ప్రదీప్, బల్వంత్‌రెడ్డి, మోసిన్, సావిత్రి, రమాదేవి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఛలో వలిగొండకు బయల్దేరిన కాంగ్రెస్ నాయకులు

నూతనకల్ (క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా మరియు మూసి ప్రక్షాళన పునర్జీవన పాదయాత్ర కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాక సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశాలతో నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆద్వర్యంలో భారి కాన్వాయ్ తో కాంగ్రెస్ నాయకులు తరలి వెల్లారు.ఈనాటి కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు కళ్ళెం కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి...

### నవాబుపేట ఎస్సై కే.అరుణ్ కుమార్..



క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని,తల్లిదండ్రులను సైతం అప్రమత్తం చేయాలని నవాబ్ పేట్ ఎస్సై కె. అరుణ్ కుమార్ అన్నారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు సైబర్ నేరాలు మొదలైన వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నవాబ్ పేట్ ఎస్సై కె. అరుణ్ కుమార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై అరుణ్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకీ పెరిగిపోతున్న తరుణంలో సెల్ ఫోన్ వాడకాన్ని దుర్వినియోగం చేస్తూ విద్యార్థులు, యువత పెడదారిని పట్టకూడదని చెప్పారు.విద్యార్థి దశ చాలా కీలకమని మీ దశను మీరే మార్చుకునే అవకాశం మీ చేతుల్లో ఉంటుందన్నారు.సోషల్ మీడియా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ స్టేటస్ లలో,మీకు మీ కుటుంబానికి సంబంధించిన ఫోటోలు పెట్టి ఇబ్బందులకు గురికావద్దన్నారు.ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యం, ఎవరికన్నా ఏదైనా జరిగితే మనకెందుకులే అని నిర్లక్ష్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు.సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.మైనర్లు వాహనాలు నడపొద్దని విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, తాము అనుకున్న లక్ష్యాలను సాధించుకొని తమ తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కె.ఎన్. కృష్ణకుమార్, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం కోసం ప్రతినిత్యం తపిస్తున్న అపర భగీరధుడు సీఎం రేవంత్ రెడ్డి...

### బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్...



బాలానగర్, నవంబర్ 08 (క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రతినిత్యం పరితపిస్తున్న అపర భగీరథుడు సీఎం రేవంత్ రెడ్డి అని బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన శుభ సందర్భంగా బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ లో డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య యాదవ్, రాము సాగర్, వెంకటేష్ గౌడ్, పుట్టపాగ రాముడు, నేరడి యుగంధర్, బాబు, ఎం రమేష్, పీటర్, ఇమ్రాన్, బాలరాజు, శ్రీకాంత్, వెంకట్, సాదిక్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ లో ఘనంగా అద్వానీ జన్మదిన వేడుకలు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) భారత మాజీ ఉప ప్రధాని కేంద్ర మాజీ హెూంశాఖ మంత్రి ఉక్కుమనిషి లాల్ కృష్ణ అద్వానీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేవైఎం నాయకుడు రఘు గౌడు ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో ప్రజలకు మిఠాయిలు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమనకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగల్ విండో చైర్మన్ కొల్లం శంకర రెడ్డి, మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి గాజుల మధు పాల్గొని మాట్లాడుతూ భారత రాజకీయ చిత్రపటంలో ఒక చెరగని ముద్ర వేసుకున్న జాతీయవాది ప్రజల మనిషిగా పేరు ప్రఖ్యాతులుగాంచిన లాల్ కృష్ణ అద్వానీ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరడం జరిగినది.



# బాబుల్‌రెడ్డినగర్ పోచమ్మ దేవాలయం ముఖద్వార పూజలు ప్రారంభం

## హజరైన తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్






గండిపేట్(క్రైం మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్ కాలనీలో పోచమ్మ దేవాలయ ముఖ ద్వార పూజలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ చేతల మీదుగా పోచమ్మ దేవాలయం ముఖద్వారాన్ని ప్రారంభించారు. దాదాపు 9 లక్షల వ్యయంతో బాబుల్‌రెడ్డినగర్ కాలనీకి చెందిన కురువ కులస్తులు దీన్ని నిర్మించడం జరిగింది. క్యమ మల్లేష్ మాట్లాడుతూ దేవాలయా అభివృద్ధి కోసం పాటుపడుతున్నా కురువ సోదరులను అభినందించారు. దేవాలయాలు అభివృద్ధి చేస్తే రాబోయే తరం పిల్లలు భక్తి మార్గం వైపు చూపు వెళ్తుందన్నారు. అదే విధంగా చదువులో కూడా మంచి పురోగతి సాధిస్తారన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రతి కమ్యూనిటీలు కూడా తీసుకోని దేవాలయాలు, పాఠశాలలు కూడా అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఎప్పుడైనా సరే దేవాలయాలకు ఏదైనా అవసరంటే తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురువ, అడికే అర్జున్ కురువ, వెంకటేష్ స్వామి కురుమ, మల్లేష్ కురువ, గురుస్వామి, సోమ శ్రీనివాస్ గుప్తా, ఉమ్మడి దేవాలయ కమిటి అధ్యక్షులు ఉప్పల్ శ్రీను కురువ, లక్ష్మణ్ కురువ, కిష్టప్ప కురువ, మహాదేవ్ కురువ, బెల్లంపల్లి వెంకటేష్ కురువ, హనుమంతు కురువ, నవీన్ కురువ, రామకృష్ణ కురువ, మల్లేష్ కురువ, శేఖర్ కురువ, శివ కురువ, ప్రవీణ్, సన్నీ కురువ, కుమారస్వామి కురువ, రమేష్ కురువ, రవి కురువ, రాజు కురువ, హనుమంతు, జగన్, గోపాల్‌నాయక్, దేవాలయ కమిటి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు 5 శాతం కోటా కేటాయించాలి



నూతనకల్(క్రైమ్ మిర్రర్): ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వేలో దివ్యాంగులకు ప్రాధాన్యం కల్పించాలని తెలంగాణ వికలాంగుల హక్కుల సంఘం నాయకుడు ఇమ్మరెడ్డి నవీన్ రెడ్డి శుక్రవారం డిమాండ్ చేశారు.సర్వే ఫారంలో 13వ ప్రశ్నలో దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం సదరం 21 రకాల వైకల్యాలను కోడ్ ల ఆధారంగా తప్పులు లేకుండా గుర్తించాలన్నారు. సర్వే పత్రాలలో వైకల్యం శాతం ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.సర్వే అనంతరం స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా రాంబావ



**మంచిర్యాల ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల జిల్లా ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎస్. పీ పీ )గా ఏ. రాంబావ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో లైంగిక నేరాలకు వ్యతిరేకంగా పిల్లలపై అత్యాచారం రక్షణ కేసులను వేగవంతమైన విచారణ చేయడానికి మూడేళ్లపాటు ఆయన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కొనసాగుతారు. ఫోక్సో కోర్టుకు సంబంధించి ప్రభుత్వం తరపున ఆయన వాదిస్తారు. కాగా రాంబావ్ ఇరవై ఏళ్లుగా జిల్లాలోని వివిధ కోర్టులలో వివిధ కేసులపై వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా మంచిర్యాల బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, ఇతర సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు.

# డివిజన్ పోలీస్ అధికారులతో శాంతి భద్రత ట్రాఫిక్ ల పై సమావేశం: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ: నవంబర్ 08(క్రైమ్ మిర్రర్): కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కోదాడ డివిజన్ పోలీస్ అధికారులతో శాంతి భద్రతలు మరియు ట్రాఫిక్ రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లో గల సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.







# 71వ అఖిల భారత సహకార వారోత్సవాలకు ఆహ్వానం

**మంచిర్యాల ప్రతినిధి( క్రైమ్ మిర్రర్):** 71వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా ఈనెల భీమారం మండలం కాజిపల్లి గ్రామంలో 19 తారీకున జరిగే సహకార వారోత్సవాలకు ముఖ్య అతిథిగా రావాలని ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ని బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, సంఘం నాయకులతో కలిసి పత్రికా ఇవ్వడం జరిగింది అన్నారు , ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేవీ ప్రతాప్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ పోడేటి రవి పున్నం యాదవ్ సన్నీ యాదవ్ కొమ్ము శ్రీనివాస్ యాదవ్ భూక్య లక్ష్మణ్ వనపర్తి రమేష్ పెద్దల బాబు ఎండి పాకురుద్దీన్ పాల్గొని ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది అన్నారు

# ఘనంగా ముఖ్యమంత్రి బర్త్ డే వేడుకలు



**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** నేరేడుచర్ల మండలం దాచారం గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజా సేవలో ఉంటూ ప్రజల మధ్య తిరిగే నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేరు వాళ్ళ రంగారెడ్డి, మాజీ నీటి సంఘ చైర్మన్ మందడి వెంకట్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ అని రెడ్డి మసూదన్ రెడ్డి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు . సైదులు కొండేటి అరవింద్ రెడ్డి సిరికొండ లక్ష్మణ్ హరీష్ మరియు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# మరకత కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న చిన జీయర్ స్వామి



**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** మున్సిపల్ పరిధి పదవ వార్డు సింగపురంలో నూతనంగా నిర్మించిన మరకత కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి వారి శిఖరాధ్వజ విగ్రహా నాభిశీల (బొడ్రాయి) ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో శుక్రవారం త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి పాల్గొన్నారు. ఉదయం వేద పారాయణం గోపూజతో కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ఆవాహిత దేవత పూజలు, అదివాసాంగ హెూమాలు ఆవాహిత దేవత హెూమాలు, మూల మంత్ర అనుష్టానములు చతుర్వేద పారాయణములు ఘనంగా జరిగాయి. 10 గంటలకు సామూహికంగా అజరిత సహస్రనామ కుంకుమార్చన మహా మంగళహారతి జరిగాయి. అనంతరం బొడ్డు పద్మమ్మ పాపిరెడ్డి దంపతులచే అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం నాలుగు గంటలకు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి జై ప్రవచనం జరిగింది. పరమహంస పరిబ్రాజకులు త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ఆగమనం విష్ణు సహస్రనామ పారాయణం స్వామివారి ఆశీరానుగ్రహ భాషను జరిగాయి. సాయంత్రం 6 గంటలకు ఆ వాహిత దేవత ప్రదోషకాల పూజలు స్వామివారికి ధ్యాన దివాసములు చతుర్వేద స్వస్తి రాజోపచార పూజలు జరిగాయి. రాత్రి భక్త బృందంచే భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రాథోడ్, మాజీ జెడ్పిటిసి కళావతి, మాజీ సర్పంచులు మాణిక్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విట్టలయ్య, లచ్చయ్య, ఎల్ మాణిక్య రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

# హిందూ సాంస్కృతిక సంబరాల్లో లార్డ్స్ విద్యార్థుల సందడి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** నాంపల్లి లోని వనిత మహావిద్యాలయం ఆవరణలో జరిగిన హిందూ సంస్కృతి సంప్రదాయం విలువలు పై జరిగిన కార్యక్రమంలో లార్డ్స్ విద్యార్థులు కోలాహలం చేశారు. కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యార్థుల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్బంగా జరిగిన కన్యావందనంలో లార్డ్స్ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. లార్డ్స్ విద్యా సంస్థల ఛైర్మెన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సనాతన ధర్మాలను నేటి విద్యార్థులకి తెలియజేసి, వారికి భారతీయ విలువలను నేర్పడం తమ ముఖ్య ఉద్దేశ్యంమని అన్నారు. ఈ సందర్భంగ లార్డ్స్ డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.



# ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలో బడంగ్పేట్ మేయర్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్ పేట్ లోని చౌరస్తాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. అనంతరం లో మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎనుముల రేవంత్ రెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా నిర్మించిన డైనమిక్ లీడర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేవావత్ బాలు నాయక్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జైహింద్, చప్పిడి సంతోష్ రెడ్డి, బాలింగని జంగయ్య, గట్టు బాలక్రిష్ణ, బంగారి అశోక్, సుభాన్ యాదవ్, నవారు మల్లారెడ్డి, కుంచె నాగేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరహరి గౌడ్, నయన చారి, టేకుల సుధాకర్ రెడ్డి, మనోహర్, విజయ్, కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ THE మిర్రర్ Voice of Anti Corruption

విలేకరులు కావలెను

క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.

93934 46188



## పలు వివాహాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోపలు వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ పరికి బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల గ్రామ మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య,తుప్పలి వెంకటేశం, నాగని.ఎల్లయ్య, కొమ్ము.శ్రీనివాస్,పుర్ర.బాబు బి.రాములు,బి.ఆనంద్,బి. వెంకటయ్య, డి.వెంకట్,నాగని. మురళి V5 న్యూస్ రిపోర్టర్ సురేష్,AB న్యూస్ రిపోర్టర్ కృష్ణ,పోలీస్ కానిస్టేబుల్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** ప్రజా పాలకుడు,పేద ప్రజల సంక్షేమ సారథి తెలంగాణ ప్రజల ముద్దుబిడ్డ భవిష్యత్తు తరాలకు సంక్షేమం విద్యా వైద్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి జన్మదిన సందర్భంగా శుక్రవారం వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి వారి నివాసం జూబ్లీహిల్స్ లో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు మంచి పరిపాలన అందించాలని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని వారు తెలిపారు.

## సొల్వీడు గ్రామంలో ఐమ్యాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం అభినందనీయం



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా:** కులకచర్ల మండలంలోని సాల్విడ్ గ్రామంలో పరిగి శాసనసభ్యులు తమన్నాగారి. రామ్మోహన్ రెడ్డి గారి చొరవతో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయటం అభినందనీయమని సాల్విడి గ్రామ మాజీ సర్పంచ్ బాలయ్య తెలిపారు. ఐమాక్స్ లైట్లు అడిగిన వెంబడి తన నిధుల నుంచి ఇచ్చినందుకు పి రామ్మోహన్ రెడ్డికి సాన్వీడ్ గ్రామం తరపున ప్రత్యేకమైన ధన్యవాదములు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,రాములు,అధ్యక్షులు హనుమంత్, రేషన్ డీలర్ లక్ష్మయ్య,గడుసు.వెంకటయ్య,హనుమంత్,ల్యాగల.లాలు.శ్రీను,పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లాల గుడి పైకప్పు ధ్వంసం కేసులో నిందితుల అరెస్ట్

### నలుగురి అరెస్ట్, పరారీలో మరో ముగ్గురు
### సమగ్ర దర్యాప్తు కొనసాగుతోంది
### నిందితులు ఎవరైనా వారిని వదిలిపెట్టేది లేదు
### ములుగు డిఎస్పీ రవీందర్










**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప ఉపాలయమైన గొల్లాల గుడి పై కప్పు ధ్వంసం చేసిన కేసులో పోలీసుల సమగ్ర దర్యాప్తు కొనసాగుతొందని ములుగు డిఎస్పీ రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా ములుగు డిఎస్పీ రవీందర్ మాట్లాడుతూ.. మండలంలోని పాలంపేట గ్రామంలో గుప్తనిధుల కోసం రామప్ప ఉప ఆలయం అయిన గొల్లాల గుడి పైకప్పును గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన విషయంపై సెప్టెంబర్ 22న పురావస్తు శాఖ (మల్టీ టాస్కింగ్ స్టాఫ్) అధికారి చెన్నబోయిన కుమారస్వామి ఫిర్యాదు మేరకు వెంకటాపూర్ పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని, ఈ దర్యాప్తులో భాగంగా ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నేరంలో పాల్గొన్న నిందితులు కాటారం మండలం బయ్యారం గ్రామానికి చెందిన జాగిరి నరేష్, పులి గౌతమ్, నలుబోతుల ఎర్రయ్య, గుర్రంపేట గ్రామానికి చెందిన రాయబారు ఆగయ్య లను నిందితులుగా గుర్తించి నవంబర్ 6న వెంకటాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి ములుగు కోర్టు ముందు హాజరుపర్చామని అన్నారు. ఇంకా ముగ్గురు నిందితులు ఈ కేసులో పరారీలో ఉన్నారని, వారి కోసం కూడా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, వారిని కూడా త్వరలో అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుస్తామని అన్నారు. ఈ కేసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సమగ్ర విచారణ కొనసాగుతుందని, ఇలాంటి ఘటనలు చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ కేసు పై సమగ్ర విచారణ పూర్తి అయ్యే వరకు ఎవరు ఎటువంటి అపోహలను ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

# నేటి యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

### పరిగి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి
### కుల్కచర్ల మండల కేంద్రంలో శ్రీ దుర్గా భవాని ధాబా ప్రారంభం



**క్రైమ్ మిర్ర కుల్కచర్ల:** నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాల కు ఎదురు చూడకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని పరిగి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సూచించారు. శుక్రవారం కులకచర్ల మండల కేంద్రలో మాజీ సర్పంచ్ తులసిరాం నాయక్ శ్రీ దుర్గ బావని దాబాను పరిగి మాజీ గౌరవ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శేరి రాంరెడ్డి, దోమ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం, కుల్కచర్ల మాజీ జడ్పిటిసి రాందాస్ నాయక్,రైతు సమితి మాజీ అధ్యక్షులు కె.వి రాజు,సర్పంచ్ సంఘం మండల అధ్యక్షులు రాజునాయక్, అంతారం గ్రామం మాజీ సర్పంచ్ మొగులయ్య బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పి.జనార్దన్ రెడ్డి, చల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య,ఆంజనేయులు మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కుల్కచర్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెట్టిగళ్ళ వెంకటయ్య, రాంపూర్ గ్రామ మాజీ వార్డ్ నెంబర్ గజ్జి వెంకటయ్య, వై కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ నాగని బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యాన్ని తినేదెలా?



**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రేషన్ దుకాణాల్లో సరఫరా చేస్తున్న రాయితీ బియ్యంలో నాణ్యత లోపిస్తోంది. క్షేత్ర స్థాయిలో నాసిరకం బియ్యం పంపిణీ కావడంతో ప్రభుత్వం అపవాదును మూటగట్టుకుంటోంది.

**కనిపించని నాణ్యత.. నూకలు ఎక్కువగా ఉన్న బియ్యం..**

రేషన్ దుకాణాల్లో సరఫరా చేస్తున్న రాయితీ బియ్యంలో నాణ్యత లోపిస్తోంది. క్షేత్ర స్థాయిలో నాసిరకం బియ్యం పంపిణీ కావడంతో ప్రభుత్వం అపవాదును మూటగట్టుకుంటోంది. అధికారులు పంపిణీ ప్రక్రియను మొక్కుబడిగా మార్చేసి లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ బియ్యం తినడానికి కాదు.. బయట అమ్ముకునేందుకో, లేక ఇతర అవసరాలకు వాడుకునేందుకు అన్నరీతిలో పరిస్థితి తయారైంది.

**తప్పని వాగ్వాదం..**

రేషన్ దుకాణాల్లో పంపిణీ చేస్తున్న బియ్యం చూసి చాలామంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. డీలర్లే కావాలని నాసిరకంగా ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో లబ్ధిదారులు- డీలర్ల మధ్య తరచూ వాగ్వాదం చోటుచేసుకుంటోంది. తమకు వచ్చిన వాటినే ఇస్తున్నాం తప్ప ప్రత్యేకంగా తీసుకురాలేం కదా అంటూ డీలర్లు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతినెలా స్థానికంగా ఈ తలనొప్పి వ్యవహారం తప్పటంలేదని వారు వాపోతున్నారు. ఉన్నతాధికారులకు చెప్పిన ఫలితం ఉండడం లేదంటున్నారు.

**తినలేక విక్రయం..**

ప్రస్తుతమున్న పరిస్థితుల్లో మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను ఎదుర్కొనేందుకు చాలావరకు నాన్పాలిష్ బియ్యం కావాలని కోరుకుంటున్నారు. ఇందుకోసం కొంతమంది ప్రధానంగా రేషన్బియ్యంపై ఆసక్తి చూపుతుంటారు. బయట మార్కెట్లో లభించేవి బాగా పాలిష్ చేయబడి ఉంటాయి. వాటిలో తీపిపదార్థం పరిమాణం ఎక్కువగా ఉంటుంది. రేషన్ దుకాణాల్లో పంపిణీ అవుతున్న బియ్యం తినేందుకు అవకాశం లేకుండా ఉండటంతో గత్యంతరం లేక వీరు రైస్ మిల్లులను ఆశ్రయిస్తున్నారు. ధర ఎక్కువైనా చెల్లించేందుకు సిద్ధపడుతున్నారు. అదేసమయంలో.. బియ్యం తీసుకోకపోతే రేషన్కార్డు పోతుందన్న భయంతో చాలామంది లబ్ధిదారులు తమ కోటాను తీసుకుంటున్నారు. కానీ, నాసిరకంగా ఉన్న ఆ బియ్యం తినలేక, బయటపడేయలేక మార్కెట్లో దళారులకు అమ్ముకుంటున్నారు.

**రంగుమారి.. నూకలు చేరి**

పేదలైనా, ఉన్నవారైనా అన్నం తినేందుకు ప్రాధాన్యమిస్తుంటారు. డబ్బులున్నవారు కాస్త సన్నబియ్యానికి ప్రాధాన్యమిస్తారు. పేదలు దొడ్డురకాన్ని ఎంచుకుంటారు. ప్రధాన కారణం ధరలో వ్యత్యాసమే. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రేషన్ దుకాణాల్లో రాయితీ బియ్యం పంపిణీ చేస్తున్నాయి. ప్రస్తుతం ఉచితంగా ఇస్తున్నారు. ఇందుకయ్యే ఖర్చంతా ప్రభుత్వాలే భరిస్తున్నాయి. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా పలుచోట్ల బియ్యం పంపిణీ ప్రారంభమైంది. చాలాచోట్ల నూకలు ఎక్కువగా ఉన్నవి, వడ్లతో ఉన్నవి, రంగు మారినవి, తినడానికి వీల్లేకుండా ఉన్నవి, ఇతరత్రా వ్యర్థాలు కలిసిఉన్నవి.. ఇలా ఇష్టారీతిన ఉన్న బియ్యం సరఫరా చేస్తున్నారు.

# ప్రేమ వివాహం చేసుకున్న మహిళను కిడ్నాప్..

## ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన టూటౌన్ పోలీసులు

## టూటౌన్ పోలీసులను అభినందించిన ఎస్పి శరత్ చంద్ర పవార్





**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** కులాంతర వివాహం చేసుకున్నారని కక్షపూరితంగా వ్యవహరించిన కుటుంబ సభ్యులు.. ఓ వివాహిత మహిళను ఎలా అయినా తమ వెంట తీసుకెళ్లాలని పక్కా స్కెచ్ తో కిడ్నాప్ చేసిన సంఘటన నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఎస్సి మాల సామాజిక వర్గానికి చెందిన భూతం హరిప్రసాద్, వడ్డెర సామాజిక వర్గానికి చెందిన రాజేశ్వరీలు గత కొన్ని రోజుల క్రితం పెద్దల సమక్షంలో ప్రేమ వివాహం చేసుకున్నారు. కానీ ఈ వివాహం అమ్మాయి కుటుంబ సభ్యులకు నచ్చకపోవడంతో, ఎలా అయినా సరే వారిని విడగొట్టాలని పగ పెంచుకున్న అమ్మాయి కుటుంబం సరి అయిన సమయం కోసం ఎదురుచూస్తున్నారు. తన భార్య రాజేశ్వరి సర్టిఫికెట్స్ నల్లగొండ నందు కాకతీయ డిగ్రీ కళాశాలలో ఉండటంతో వాటిని తీసుకోవడం కోసం గురువారం భార్యభర్తలు ఇద్దరు కలిసి కళాశాలకు వెళ్లారు. ఇదే అదునని భావించిన అమ్మాయి తల్లి శోభ, తండ్రి యాదయ్య, తాత ఇద్దయ్య, నాయనమ్మ దసరమ్మ, చిన్నమ్మ స్వరూప రాణిలు కలిసి ఒక పథకం ప్రకారంగా మధ్యాహ్నం 2 గంటల సమయంలో వారంతా కలిసి, అబ్బాయి కళ్ళల్లో కారం కొట్టి రాజేశ్వరిని బలవంతంగా తీసుకొని, తమ వెంట తెచ్చుకున్న కారులో వారి స్వగ్రామమైన నోములకు తీసుకువెళ్లి, అక్కడ నుంచి సిద్దిపేట జిల్లా కొమరవెల్లి ఆలయానికి తీసుకొని వెళ్లారు. భూతం హరిప్రసాద్ తేరుకొని ఇట్టి విషయాన్ని నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, సీరియస్ గా తీసుకున్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, తమ సిబ్బందిని ఆదేశించారు. వెంటనే నల్గొండ డిఎస్పి శివరాంరెడ్డి, ఆధ్వర్యంలో నల్లగొండ టూటౌన్ సిఐ డానియల్, యస్ఐ నాగరాజు, నకిరేకల్ సిఐలు మూడు బృందాలుగా ఏర్పడి, అమ్మాయిని బలవంతంగా తీసుకువెళ్లిన నేరస్తులను పట్టుకున్నారు. ఈ క్రమంలరాజేశ్వరిని యాదాద్రిభువనగిరి జిల్లా, వీరవెల్లి అనే గ్రామ సమీపంలో, నేరస్తులతో సహా పట్టుబడి చేసి, బలవంతంగా కిడ్నాప్ చేసిన వారిని రీమాండ్ కి తరలించారు. ఈ కేసును చేదించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డిని, టూ టౌన్ సీఐ డానియల్ కుమార్ ని, నకిరేకల్ సిఐ రాజశేఖర్ ని, టూ టౌన్ ఎస్సై నాగరాజును, వారి సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# కారులో క్లోరల్ హైడ్రేట్ రవాణా..!

తనిఖీల్లో 20కేజీల మత్తు ప్యాకెట్ల స్వాదీనం...

గుట్టును రట్టు చేసిన టాస్క్ ఫోర్స్, పోలీసులు...

కల్తీకల్లు తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు...

హెచ్చరించిన వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి...






**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే అత్యాశతో కల్తీ కల్లు తయారీ కోసం ఉపయోగించే క్లోరల్ హైడ్రేట్ షిఫ్ట్ కార్లో తరలిస్తూ పట్టుబడిన సంఘటన వికారాబాద్ జిల్లా కొడంగల్ చౌరస్తాలో శుక్రవారం చోటుచేసుకుంది. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొడంగల్ చౌరస్తాలో టాస్క్ ఫోర్స్, కొడంగల్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఒక షిఫ్ట్ కారు ఆపకుండా వెళ్లిపోవడంతో అట్టి వాహనాన్ని వెంబడించి పోలీస్ అధికారులు ఆపి డ్రైవర్ను విచారించగా అతని పేరు అంబర పేట శ్రీనివాస్ గౌడ్ వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలానికి చెందిన అతను ఉన్నాడు. ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే క్లోరల్ హైడ్రేట్ 10 కేజీలు ఉండడంతో దానిని సాధనం చేసుకుని నిందితుని విచారించగా ఈ కెమికల్ కర్ణాటక రాష్ట్రం చించోలకి చెందిన మేఘనాథ్ గౌడ్, బషీరాబాద్ మండలానికి చెందిన నాగేష్ గౌడ్ దగ్గర కొన్నట్టు నిందితుడు తెలిపారన్నారు. మేఘనాథ్ రెడ్డిని అదుపులోకి తీసుకొని విచారించగా చిత్తాపూర్ కు చెందిన ఉష్ణయ్య గౌడ్ దగ్గర ఈ కెమికల్ కొన్నట్లు తేలిందన్నారు. మెఘనాథ్ గౌడ్ దగ్గర ఐదు కేజీలు, ఉష్ణయ్య గౌడ్ దగ్గర ఐదు కేజీల క్లోరల్ హైడ్రేట్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసులో 60 వేల నగదు గల 20 కేజీల క్లోరల్ హైడ్రెట్ ను స్వాధీనం చేసుకొని నిందితులపై కొడంగల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం అయిందని తెలిపారు. ఈ కల్తీ కల్లును సేవించిన వ్యక్తులకు మత్తు కలిగించడమే కాకుండా మెదడు ఇతర శరీర భాగాల మీద ప్రభావం చూపి అనారోగ్యం కలిగించడం జరుగుతుందని అన్నారు. ఈ కళ్ళు ఒక్కసారి త్రాగిన వారికి డ్రగ్స్ లాగా అలవాటు పడి దానికే బానిసైపోతారని, కల్లుపై ప్రజలకు అవగాహన ఉండాలని, ఎక్కడైనా కల్తీ కల్లుకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎవరైనా ఇట్టి కెమికల్ ను ఉపయోగించి కల్తీ కల్లు తయారు చేసిన, గంజాయి లాంటి మత్తు పదార్థాల వ్యాపారం చేసిన, అక్రమ రవాణాలో అసంఘిక కార్యకలాపాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. టాస్క్ ఫోర్స్ అధికారులతో జిల్లా వ్యాప్తంగా నిఘా పెట్టడం జరిగిందని తెలిపారు.

# దూసకల్‌లో భూదాన్

# భూమి హాంఫట్....!



## పట్టాగా మారిన పదకొండు ఎకరాల భూమి

## పాగా వేసిన బడాబాబులు

## నెరవేరని దాతల ఆశయం

## చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి షాద్ నగర్:** ఫరూఖ్ నగర్ మండలంలో భూదాన్ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. మండలంలోని దూసకల్ గ్రామంలో 11 ఎకరాల భూదాన్ భూమి యదేచ్ఛగా చేతులు మారింది. దూసకల్ గ్రామానికి చెందిన భూస్వామి రాంరెడ్డి భూదానోద్యమంలో బాగంగా గ్రామంలోని తనకు చెందిన సర్వే నెంబరు 189లో 11 ఎకరాల పట్టా భూమిని పేద రైతులకు ఇచ్చేందుకు భూదాన్ బోర్డుకు అప్పజెప్పారు. అయితే సదరు భూమిని 1964 సంవత్సరం మార్చ్ నెలలో భూదాన్ బోర్డు ఈడిగ రామయ్య తో పాటు మరో ఇద్దరు రైతులకు పంపిణి చేసింది. అలా పేద రైతుల పొందిన భూములలో వ్యవసాయం చేసుకుంటూ జ్వరం సాగిస్తూ వచ్చారు. కాలక్రమేణా వారి వారసులకు ఆ భూమి సంక్రమించింది. భూముల ధరలు పెరగడంతో ఆ భూదాన్ భూములపై రియల్ వ్యాపారుల కన్ను పడింది. ఇంకేముంది తమ పలుకుబడి ఉపయోగించి పేద రైతులకు మాయమాటలు చెప్పి అప్పటి అధికారుల సహాయంతో తమ పేర్లపై రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 189 సర్వే నెంబర్ లో ఉన్న భూమి కాస్త అలా రిజిస్ట్రేషన్ జరిగిన తరువాత రెవెన్యూ రికార్డుల్లో కూడా పట్టా భూములుగా మార్చుతూ కొనుగోలు చెసిన వారి పేర్లను నమోదు చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు చేసిన తప్పిదానికి నేడు ఆ భూదాన భూములు కాస్త పట్టా భూములుగా రికార్డుల్లో మారిపోయాయి. అలా చేజిక్కించుకున్న భూముల్లో నేడు బడా బాబులు తిష్ట వేశారు. రియల్ ఎస్టేట్ కంపెనీలు, భూస్వాముల చేతుల్లోనికి పేదలకు చెందాల్సిన భూములు వెళ్లిపోయాయి.

**నెరవేరని దాతల ఆశయం**

ఎంతో గొప్ప ఉదార స్వభావంతో తమ సొంత పొలాలను బోర్డు ద్వారా పేదలకు పంచడంతో ఆనాటి భూస్వాములు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. పేదలు తమ జీవన గమనాన్ని ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగించడానికి ఆ భూములు ఉపయోగపడతాయని వారి భావన. అలాంటి ఆశయంతో భూములను దానంగా ఇస్తే నేటి పరిస్థితులు వారి ఆశయాలకు తూట్లుపడుతున్నాయని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో ప్రస్తుత రెవెన్యూ అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి మరి.

# రేవంత్ రెడ్డి జన్మదినం యువజన కాంగ్రెస్ సంబురాలు

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ అజహరుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద భారీ కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరి ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు షేక్ సికిందర్, వేములపల్లి మండల అధ్యక్షుడు చంటి, యువజన నాయకులు జాస్తి అమర్, ఇమ్రాన్, సతీష్ నాయుడు, చిలక విజయ్, మునవర్, మణి, చిన రాజు పాల్గొన్నారు.



# అదిరిన 'థగ్ లైఫ్' టీజర్

## జూన్ 05 2025న ప్రేక్షకుల ముందుకు

లోకనాయకుడు కమల్‌హాసన్ హీరోగా దిగ్గజ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'థగ్ లైఫ్'. 'నాయగన్' (నాయకుడు 1987) తర్వాత దాదాపు 37 ఏండ్ల తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో ఈ సినిమా రాబోతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రంలో కమల్‌హాసన్ రంగరాయ శక్తివేల్ నాయకర్ అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. శింబు, అశోక్ సెల్వన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం జూన్ 05 2025న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి రిలీజ్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. కమల్ హాసన్ విశ్వరూపం, విక్రమ్ తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో నటించబోతున్నట్లు తెలుస్తుంది. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను రాజ్ కమల్ ప్రొడక్షన్ బ్యానర్‌పై కమల్ హాసన్ నిర్మిస్తున్నాడు.






# విజయ్ ప్రైవేట్ ఆల్బమ్

## దుల్కర్ బ్యూటీ జాస్లీన్ రాయల్ దేరవకొండ రోమాన్స్

సోషల్ మీడియా, ఓటీటీలు వచ్చిన అనంతరం సినిమాలలోని పాటలే కాకుండా ప్రైవేట్ ఆల్బమ్స్, సాంగ్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటున్న విషయం తెలిసిందే. అలా సూపర్ హిట్ అయిన సాంగ్స్‌లో హీరియే కూడా ఒకటి. మలయాళం నటుడు దుల్కర్ సల్మాన్, జాస్లీన్ రాయల్ జంటగా నటించిన ఈ పాట యూట్యూబ్‌తో పాటు అన్ని మ్యూజిక్ యాప్స్‌లో ఛార్ట్ బస్టర్‌గా నిలిచింది. అయితే హీరియే పాటతో క్రేజ్ తెచ్చుకున్న జాస్లీన్ రాయల్ తాజాగా విజయ్ దేవరకొండతో కూడా ఒక ప్రైవేట్ ఆల్బమ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. రీసెంట్‌గా విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, జాస్లీన్ రాయల్ కలిసి దిగిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఫొటో బయటికి వచ్చాకనే విజయ్ ఒక ప్రైవేట్ ఆల్బమ్ చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా.. దీనికి సంబంధించి అధికారిక అప్‌డేట్ కూడా త్వరలోనే రానున్నట్లు తెలుస్తుంది.



# అనుష్క బర్త్‌డే స్పెషల్... ఘాటి ఫస్ట్ లుక్ రిలీజ్

టాలీవుడ్ నటి అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి. ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నేడు షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అయితే నేడు అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఘాటి నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. బాధితురాలు, క్రిమినల్, లెజెండ్. అంటూ అనుష్క పోస్టర్‌ని పంచుకున్నారు. ఈ పోస్టర్‌ను చూస్తుంటే.. అరుంధతి తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో అనుష్క నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమా గ్లింప్స్‌ను నేడు సాయంత్రం 4.05 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కొండపోలం వంటి భారీ డిజాస్టార్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది.

# పుష్ప.2కి తమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్



అల్లు అర్జున్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప 2. ఈ సినిమా విడుదలకి ఇంకా నెల రోజులు కూడా లేదు అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఫస్ట్ ఆఫ్‌కి సంబంధించి పనులు అన్ని పూర్తి అవ్వగా సెకండ్ పార్ట్‌లో ఐటం సాంగ్ మినహా మిగత అన్ని పనులు పూర్తి అయినట్లు తెలుస్తుంది. అయితే ఈ క్రమంలోనే ఈ సినిమాకు సంబంధించి ఒక షాకింగ్ బయటకు వచ్చింది. ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ నచ్చని సుకుమార్ మళ్లీ చేయమని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఎడిటింగ్, డబ్బింగ్ పనులు ఇంకా పెండింగ్ ఉండడంతో ఈ పనిని థమన్‌కు అప్పగించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే థమన్ కూడా కొన్ని బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌లను సుకుమార్‌కి వినిపించినట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు ఈ సినిమా విడుదలకు 29 రోజులో ఉండడంతో అడ్వాన్స్ బుకింగ్స్ ఒక్కొక్కటిగా స్టార్ట్ అవుతున్నాయి. ఇప్పటికే ఈ ఓవర్సీస్ బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా రికార్డు సేల్స్‌తో బుకింగ్స్ అవుతున్నాయి. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందాన్న హీరోయిన్‌గా నటిస్తుంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది.

# ప్రేమమ్ ఫేమ్ స్టార్ హీరో నివిన్ పౌలిపై పోలీసులకు ఫిర్యాదు

## క్లీన్‌చిట్ ఇచ్చిన కమిటీ

కొన్ని నెలల క్రితం మలయాళ చిత్ర పరిశ్రమపై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదిక అన్ని చిత్ర పరిశ్రమల్లోనూ కలకాలం రేపింది. మాలీవుడ్‌లో లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న మహిళలు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి ఫిర్యాదులు చేసిన విషయం తెలిసిందే. కాగా ఓ నటి.. ప్రేమమ్ ఫేమ్ స్టార్ హీరో నివిన్ పౌలిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు సినిమాల్లో అవకాశం ఇప్పిస్తానని చెప్పి, గత నవంబరులో ఆమెను దుబాయ్ తీసుకెళ్లారు. అక్కడే ఆమెను లైంగికంగా వేధించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ప్రాథమిక విచారణ జరిపిన పోలీసులు నివిన్ పౌలీ సహా ఆరుగురిపై నాన్–బెయిలబుల్ కేసు నమోదు చేశారు.



# ఏజ్ జస్ట్ నంబర్ అంతే

'భూల్ భులయ్యా 3' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది బాలీవుడ్ భామ విద్యాబాలన్. కామెడీ హారర్ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రానికి యావరేజ్ టాక్ వచ్చినా.. వసూళ్లు మాత్రం భారీగానే ఉన్నాయి. ఈ సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'భూల్ భులయ్యా 3' షూటింగ్ విశేషాలను గుర్తు చేసుకుంది విద్యాబాలన్. ఆమె మాట్లాడుతూ- 'మాధురీ దీక్షిత్ మేడమ్ గురించి ఆలోచిస్తే ఆశ్చర్యమేస్తుంది. ఏజ్ అనేది ఆమెకు జస్ట్ నంబర్ అంతే. నాకూ ఆమెకూ వయసు రిత్యా పన్నెండేళ్లు తేడా ఉంది. ఇందులో మేం అక్కాచెల్లెళ్లుగా నటించాం. స్క్రీన్‌పై ఆమె నా ఏజ్‌లో కనిపించారు. నాకంటే తను పుష్కరకాలం పెద్దదంటే ఎవరూ నమ్మరు. డాన్స్‌లో అయితే ఆమెతో పోటీ పడలేకపోయా. ఆమెను ప్రేరణగా తీసుకొని నటిగా మారిన వాళ్లలో నేనూ ఒకదాన్ని. ఆమెతో కలిసి నటించడం నిజంగా గర్వంగా ఉంది. ఇప్పటికీ వన్నె తరగని అందం, ఫిఫ్టీ ప్లస్‌లోనూ తొణకని నాట్య కౌశల్యం మాధురీ మేడమ్ సొంతం.' అంటూ చెప్పుకొచ్చింది విద్యాబాలన్.



# ఛాలెంజ్‌గా అనిపించింది

'నేను మ్యూజిక్ అందించిన అమరన్, లక్కీభాస్కర్ చిత్రాలు ఈ దీపావళికి విడుదలై విజయాలు సాధించడం ఆనందంగా ఉంది. రాబోతున్న 'మట్కా' కూడా హిట్ పక్కా.' అంటూ నటుడు, సంగీత దర్శకుడు జి.వి.ప్రకాశ్‌కుమార్ నమ్మకం వెలిబుచ్చారు. వరుణ్‌తేజ్ కథానాయకుడిగా కరుణకుమార్ దర్శకత్వంలో డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మించిన హైబడ్జెట్ మూవీ 'మట్కా'. ఈ నెల 14న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం చిత్ర సంగీత దర్శకుడు జి.వి.ప్రకాశ్‌కుమార్ విలేకరులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. 'దర్శకుడు కరుణకుమార్ అద్భుతమైన స్క్రిప్ట్ నాలెడ్జ్ ఉన్న దర్శకుడు. ఆయన డార్క్ ఫిల్మ్ మేకింగ్ ట్కస్టైలిష్‌గా ఉంటుంది. నిర్మాతలు కూడా ఎక్కడా రాజీ పడకుండా హై బడ్జెట్‌లో సినిమా తీశారు. ఇది పీరియాడికల్ స్టోరీ. మ్యూజిక్ కూడా అందుకు తగ్గట్టే ఉండాలి. ఆడియన్‌ని ఆ కాలంలోకి తీసుకెళ్లాలి అందుకే మోడరన్ సింథ్స్ వాడడం కుదరదు. పాత తరహా మ్యూజిక్‌నే వాడాలి. అది నాకు బిగ్ ఛాలెంజ్ అనిపించింది. పైగా 'మట్కా' గ్యాంగ్‌స్టర్ ఫిల్మ్. 'గాడ్ ఫాదర్' తరహాలో వయొలెన్స్, యాక్షన్, హై ఎమోషన్ ఉంటుంది. అందుకే ఛాలెంజ్‌గా తీసుకొని చేశాను.

# దొరకునా ఇటువంటి ప్రేమ




వర్ధన్ గుర్రాల, హమరేశ్, శాంతి తివారి, నిత్యశ్రీ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ట్రెండింగ్ లవ్'. 'దొరకునా ఇటువంటి ప్రేమ' ఉపశీర్షిక. హరీశ్ నాగరాజు దర్శకుడు. సోనూగుప్తా, రూపేశ్ డి గోయల్ నిర్మాతలు. మెగా డాటర్ కొణిదెల నిహారిక ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'దర్శకుడు హరీశ్‌తో గతంలో నేను ఓ షార్ట్‌ఫిల్మ్‌కు పనిచేశా. టాలెంటెడ్ డైరెక్టర్. ఈ సినిమాను ట్రెండీ లవ్‌స్టోరీగా తెరకెక్కించాడు. విజువల్స్ చాలా బాగున్నాయి' అని చెప్పింది. నేటి యువతకు కనెక్ట్ అయ్యే ప్రేమకథా చిత్రమిదని, వినోదానికి పెద్దపీట వేశామని దర్శకుడు పేర్కొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: బ్రహ్మతేజ మరిపూడి, సంగీతం: సునీల్‌కశ్యప్.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.